మెదక్ సంగారెడ్డి సిద్దిపేట



నవతెలంగాణ 1

శనివారం 22 జులై 2023

మానవత్వానికి మాయని మచ్చ మణిపూర్ సంఘటన

- యావత్ భారతదేశానికే సిగ్గుచేటు
- మణిపూర్ ఘటన తీవ్ర ఆవేదనకు గురిచేసింది
- మణిపూర్ ఘటనపై స్పందించిన తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మెదక్‌ప్రాంతీయ ప్రతినిధి

మణిపూర్‌లో ఇద్దరు గిరిజన మహిళలను వివస్త్రలను చేసి, ఊరేగించిన దుర్ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. ఇలాంటి దుర్ఘటనతో యావత్ భారతావని సిగ్గుతో తలదించుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సునీతా లక్ష్మారెడ్డి ట్విట్ చేశారు. ఇలాంటి దుర్మార్గమైన ఘటనలు చోటు చేసుకోకుండా కేంద్ర ప్రభుత్వం, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మానవత్వానికే ఇదొక మాయని



మచ్చగా మిగిలిపోతుందని ఆవేదన చెందారు. మణిపూర్‌లో ఇద్దరు గిరిజన మహిళలపై జరిగిన ఘటన అమానుషమని, చాలా బాధాకరమని అన్నారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్రం, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాలు దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత మహిళలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ప్రభుత్వాలు వారికి అండగా ఉంటాయని ఆశిస్తున్నానని వేదనతో ఆమె ట్విట్ చేశారు.

ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు



- ఓటర్ల జాబితాపై కసరత్తు
- పోలింగ్ స్టేషన్లు, ఈవీఎంల పరిశీలన
- అధికారుల బదిలీలు పూర్తి
- పథకాల గ్రౌండింగ్‌పై స్పెషల్ డ్రైవ్
- ఇటు ఎన్నికలు.. అటు పథకాల అమలుతో బిజీబిజీ

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మెదక్ జిల్లాలో 10 అసెంబ్లీ స్థానాలు పూర్తిగా మరో మూడు అసెంబ్లీ స్థానాలు పాక్షికంగా ఉన్నాయి. సంగారెడ్డి జిల్లాలో పటాన్‌చెరు, జహీరాబాద్, అందోల్, నారాయణఖేడ్, సంగారెడ్డి నియోజకవర్గాలు, మెదక్ జిల్లాలో నర్సాపూర్, మెదక్ నియోజకవర్గాలు, సిద్ధిపేట జిల్లాలో గజ్వేల్, సిద్ధిపేట, దుబ్బాకతో పాటు హుస్నాబాద్ పరిధిలోని కొన్ని మండలాలు, జనగాం, మానకొండూరు నియోజవర్గాల్లోని కొన్ని మండలాలున్నాయి.

ఓటర్ల జాబితాలో చేర్పులు మార్పులపై బీఎల్‌ఓలు

అసెంబ్లీ ఎన్నికలు రానున్నందున ఓటర్ల జాబితాల్ని సిద్ధం చేస్తున్నారు. జిల్లా కలెక్టరేట్లలో ఎన్నికలకు సంబంధించి టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశారు. ఈవీఎం, వీవీప్యాట్‌లపై అవగాహన, ఓటరు జాబితా, ఫారం 6, 7, 8లకు సంబంధించిన సందేహాల నివృతి కోసం టోల్‌ఫ్రీ పెట్టారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌ఓ)లు మండలాలవారీగా ఎలక్ట్రానిక్ ప్రొటెక్టర్ ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. ఓటర్ల జాబితాల్లో కొత్త పేర్ల నమోదు, మరణించిన రెండు చోట్ల ఓట్లు ఉన్న వారికి తొలగింపు, పేర్లు, అడ్రస్ మార్పులు చేస్తున్నారు. ఓటర్ల జాబితాల రూపకల్పన కోసం ఫారం 6,7,8 ద్వారా ప్రక్రియ కొనసాగిస్తున్నారు. అంగన్‌వాడీ టీచర్లు బీఎల్‌ఓలుగా విధులు నిర్వహిస్తున్నారు. పోలింగ్ స్టేషన్లలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియపై కూడా అవగాహన కల్పిస్తున్నారు. సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ కలెక్టరేట్లలో ఓటరు అవగాహన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కొత్తగా ఏర్పడిన మండలాలు, గ్రామాలవారీగా ఓటర్ల జాబితాలు తయారు చేయనున్నారు. ఆయా నియోజకవర్గాల పరిధిలో 2018 ఎన్నికల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లతో పాటు అదనంగా ఎక్కడ పెట్టాలనేది కూడా గుర్తించారు. పోలీస్ శాఖ నుంచి సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను గుర్తించారు. అక్కడ



బందోబస్తు పెంచడంతో పాటు పారదర్శకంగా ఎన్నికల విధులు నిర్వహించేందుకు అధికారుల్ని నియమించారు. కలెక్టర్లు, ఆర్డీఓలు, తహశీల్దార్లు రెగ్యులర్‌గా సమీక్ష చేస్తూ ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన పనులు పూర్తయ్యేలా చూస్తున్నారు.

ఎన్నికల బదిలీలు

ఎన్నికల షెడ్యూల్ నవంబర్‌లో వెలువడే అవకాశముంది. ప్రభుత్వం ఎన్నికల విధుల్లో కీలక బాధ్యత నిర్వహించే అధికారుల్ని బదిలీ చేసింది. ఎన్నికల నిర్వహణలో కీలక బాధ్యతలు చూసే రెవెన్యూ, పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలం పాటు పని చేసిన, స్వంత జిల్లాకు చెందిన అధికారుల్ని బదిలీ చేశారు. రెవెన్యూ శాఖలో సంగారెడ్డిలో చంద్రశేఖర్, మాధురి ఇద్దరు అదనపు కలెక్టర్లు బదిలీపై వచ్చారు. డీఆర్‌ఓతో పాటు సంగారెడ్డి, పటాన్‌చెరు ఆర్డీఓలు మారారు. మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, డీఎస్పీలు, సీఐ, ఎస్ఐలు కూడా బదిలీ అవ్వడంతో కొత్త వాళ్లు విధుల్లో చేరారు. సిద్ధిపేటలో సీపీ బదిలీ కాగా కొత్త సీపీగా బాధ్యతలు చేపట్టారు. అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్ పెద్దపల్లి కలెక్టర్‌గా వెళ్లారు. ఆయన స్థానంలో గరీమా అగర్వాల్ వచ్చారు. మెదక్ కలెక్టర్‌గా రాజర్షా షా ఇటీవలే బాధ్యత తీసుకున్నారు. అదనపు కలెక్టర్ రమేష్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో వెంకటేశ్వర్లు వచ్చారు. మూడు జిల్లాల్లోనూ రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో పాటు పోలీస్ శాఖలో కింది స్థాయి ఎస్ఐల వరకు బదిలీ చేసి కొత్తవాళ్లను నియమించారు.

పథకాల గ్రౌండింగ్‌కు డెడ్‌లైన్

ఎన్నికల ఏర్పాట్ల పనులతో పాటు వివిధ పథకాల్ని సకాలంలో గ్రౌండింగ్ పూర్తి చేసే పనుల్లో అధికార యంత్రాంగం నిమగ్నమైంది. ఎన్నికల వేళ ప్రకటించిన బీసీలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ఈ నెల 15 నుంచే చెక్కుల్ని పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. మూడు జిల్లాల్లో ఇప్పటికే వచ్చిన దరఖాస్తుల్ని పరిశీలించిన అధికారులు అర్హుల జాబితాల్ని కూడా సిద్ధం చేశారు. దశలవారీగా లబ్దిదారులకు చెక్కుల్ని పంపిణీ చేస్తారు. ఈ నెల 28లోపు అసెంబ్లీ నియోజకర్గంలో 300 మందికి చెక్కులివ్వనున్నారు. ఇళ్ల స్థలాల పంపిణీ కోసం ఈ నెలాఖరు వరకు స్థలాల్ని గుర్తించే పనిలో పడ్డారు. గృహలక్ష్మీ పథకం కింద లబ్దిదారుల్ని గుర్తించడం, రెండో విడత దళిత బంధు కింద నియోజకవర్గంలో 1100 మంది పేర్లను ఈ నెల 22 వరకు ఖరారు చేయనున్నారు. గొర్రెల పంపిణీ వందశాతం పూర్తి చేసేందుకు జీవాల్ని కొనేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మైనార్టీలకు కూడా లక్ష రూపాయలు ఇవ్వాలని నిర్ణయించారు. ఆ శాఖ నుంచి లబ్దిదారుల్ని గుర్తించి నెలాఖరులోగా ఖరారు చేయనున్నారు.

> అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ సమీపిస్తుండడంతో అధికారులు అందుకు తగిన ప్రిపరేషన్ చేస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని పదకొండు నియోజకవర్గాల్లోనూ ఓటర్ల జాబితాలు సిద్ధం చేసే కసరత్తు జరుగుతోంది. అసెంబ్లీ నియోజవర్గాల్లోని మండలాలవారీగా పోలింగ్ కేంద్రాల్ని గుర్తించారు. ఈవీఎంలను కూడా పరిశీలించారు. ఎన్నికల విధుల్లో స్థానికేతర అధికారులు మాత్రమే ఉండాల్సి ఉండడంతో ఇప్పటికే ఎన్నికల బదిలీలు పూర్తయ్యాయి. కొత్తగా విధుల్లో చేరిన అధికారులు ఎన్నికల నిర్వాహణకు సంబంధించిన పనిలోనే నిమగ్నమయ్యారు. ఒక పక్క ఎన్నికల ఏర్పాట్లకు ప్రిపరేషన్ చేస్తునే మరోపక్క సంక్షేమ పథకాల్ని లబ్దిదారులకు అందేలా డెడ్‌లైన్ పెట్టుకుని పని చేస్తున్నారు. రెండు రకాల పనుల్లో నిమగ్నమైన అధికారులు బిజీ అయిపోయారు.

మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్



మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అదునపు కలెక్టర్ గరీమ అగర్వాల్ అన్నారు. మంగళ వారం సిద్ధిపేట రూరల్ మండల పరిధిలోని బుస్సాపూర్ గ్రామాల లోని మహిళలకు రుతుప్రేమపై డాక్టర్ శాంతి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళల ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రత్యేక శ్రద్ధతో మహిళలకు మెనుస్ట్ వల్ కప్ లను అందించేందుకు ప్రత్యేకంగా ఋతుప్రేమ కార్యక్రమాన్ని చేపట్టారని మహిళలందరూ ఆరోగ్య సంరక్షణకు తప్పనిసరిగా రుతుస్రావం సమయంలో మేనుస్ట్ వల్ కప్పులను ఉపయోగించాలని అన్నారు.మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉందని మెనుస్ట్ వల్ కప్పుల వాడడం వలన మహిళలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు రావని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సదాశివరెడ్డి ,డిపిఓ దేవకి దేవి, ఎంపీడీవో రాఘవేంద్ర రెడ్డి ,ఏ పి ఎం విజయనిర్మల, ఎంపీఓ హరిప్రసాద్, అంగన్వాడి టీచర్లు, వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు కొమ్ముకాస్తున్న ప్రభుత్వం

ఎస్ఎఫ్ఐ నాయకుల ఆగ్రహం

నవతెలంగాణ-బెజ్జంకి



ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యను అందించడమే ప్రధాన ధ్యేయమని చెబుతూనే పరోక్షంగా కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ విద్యను బీఆర్ఎస్ ప్రభుత్వం భ్రష్టుపట్టిస్తోందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన సమరభేరి సైకిల్‌యాత్ర శుక్రవారం మండల కేంద్రానికి చేరుకుంది. సైకిల్ యాత్రకు మండల ఎస్ఎఫ్ఐ నాయకుల పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. మండల కేంద్రంలోని ఎస్సీ,బీసీ సంక్షేమ వసతి గృహాలను ఎస్ఎఫ్ఐ నాయకులు సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాధ్యక్షుడు రెడ్డమైన అరవింద్ మాట్లాడుతూ వసతి గృహాల్లోని విద్యార్థులకు పెరిగిన ధరలకనుగుణంగా మెస్, కాస్మోటిక్స్, స్కాలర్ షిప్స్‌లను పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలలోని విద్యార్థులు డిగ్రీ కళాశాల ఏర్పాటుచేసి కేజీవీబీ విద్యాలయంలో ఇంటర్మీడియట్ విద్యను అప్ గ్రేడ్ చేయాలని సూచించారు. నాయకులు తిప్పారపు శ్రీనివాస్,సాయి కృష్ణ,జిల్లా ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర నాయకులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ తోబుట్టు ఫిక్స్ డిపాజిట్ అందజేత

నవతెలంగాణ-దుబ్బాక



తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అధికార ప్రతిదీ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తీకగౌడ్ 'ఇందిరమ్మ తోబుట్టు' ద్వారా దుబ్బాక నియోజకవర్గం లోని పేద ఇంట్లో పుట్టిన ఆడపిల్లల (తొలి సంతానంలో పుట్టిన ఆడపిల్లలకు)కు రూ.5 వేల ఫిక్స్ డిపాజిట్ అందజేస్తున్నారు. శుక్రవారం పురపాలిక కేంద్రంలోని 13వ వార్డుకు చెందిన ఆస రవళి-రాకేష్ దంపతులకు తొలి ఆడబిడ్డ జన్మించిన సందర్భంగా బేబీ కిట్, బేబీ డ్రెస్‌తో పాటు రూ.5 వేల పోస్టల్ ఫిక్స్ డిపాజిట్ బాండ్ అందజేశారు. దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త దేవిరెడ్డి, టీపీసీసీ మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కర్ణాల శ్రీనివాసరావు, నాయకులు ఐరేని సాయితేజ గౌడ్ ఉన్నారు.

వట్‌పల్లి తహసీల్‌లో సిబ్బంది కొరత

- బదిలీపై వెళ్లినవారి స్థానంలో కొత్తవారిని నియమించకపోవడంతో సమస్య
- తొమ్మిది మందికి ప్రస్తుతం ముగ్గురే
- అందులోనూ ఇద్దరు కార్యాలయ పనుల్లో బిజీ బిజీ
- రికార్డుల నుంచి రిజిస్టర్ పనుల దాకా డిప్యూటీ తహసీల్దార్‌పైనే భారం



నవతెలంగాణ-వట్‌పల్లి

వట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది కొరత ప్రజలకు ఇబ్బందిగా మారింది. కార్యాలయంలో తహసీల్దార్, డిప్యూటీ తాహసిల్దార్, సీనియర్ అసిస్టెంట్, ఇద్దరు జూనియర్ అసిస్టెంట్‌లు, ముగ్గురు అటెండర్లు ఉండాల్సి ఉన్నప్పటికీ.. ఇక్కడ మాత్రమే ముగ్గురే విధులు నిర్వహిస్తున్నారు. ఏడాది క్రితం ఇద్దరు అటెండర్లు బదిలీపై సంగారెడ్డి కలెక్టరేట్‌కు వెళ్లగా.. గత ఆరు నెలల క్రితం ఆర్ఐ రుక్మద్దీన్ జహీరాబాద్‌కు బదిలీ అయ్యారు. మూడు నెలల క్రితం తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన రాదాబాయి డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతిపై వెళ్లారు. అయితే బదిలీపై వెళ్లిన వారి స్థానాల్లో మరొకరిని నియమించలేదు. దీంతో 9 మందిలో 6 మంది వెళ్ళగా మిగిలిన ముగ్గురే కార్యాలయ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న గంగాధర్ అదనంగా ఇన్చార్జి ఆర్ఐ బాధ్యతలను కూడా చూస్తున్నారు. దీంతో ఆయన రెండు నెలల నుంచి ఎన్నికల ప్రక్రియపై కలెక్టరేట్‌లోనే ఉండాల్సి వస్తోంది. జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న అంజయ్య రికార్డు బాధ్యతలను చూడడంతోపాటు కార్యాలయ పనుల నిమిత్తం వెళ్తున్నాడు. దీంతో కార్యాలయానికి వచ్చే ప్రజలు సిబ్బంది కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ధ్రువ పత్రాల పరిశీలన పనులన్నీ ఎక్కడికక్కడే పేరుకుపోతున్నాయి. డిప్యూటీ తాసిల్దారుగా బాధ్యతలు నిర్వహిస్తున్న షంబిరెడ్డి.. ఇన్చార్జి తహసీల్దారుగా వ్యవహరిస్తూ కార్యాలయ పనులన్నిటికీ చూస్తుం డడంతో తలకు మించిన భారం అవుతున్నది. రికార్డు బాధ్యతలను మొదలుకొని రిజిస్టర్ బాధ్యతల వరకు డిప్యూటీ తహసిల్దార్ చూసుకోవడం గుదిబండగా మారింది. బదిలీపై వెళ్లిన వారి స్థానంలో మరొకరిని నియమిస్తే.. కార్యాలయ ఇబ్బందులు తొలగిపోతాయని పలువురు వాపోతున్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్‌రెడ్డి, చంటి క్రాంతి కిరణ్

నవతెలంగాణ- మెదక్



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్‌రెడ్డి, చంటి క్రాంతి కిరణ్ పేర్కొన్నారు. శుక్రవారం మెదక్ కలెక్టరేట్లో జిల్లాలోని నియోజకవర్గాల వారీగా సీజనల్ వ్యాధులపై కలెక్టర్ రాజార్శి షా ఆధ్వర్యంలో పద్మాదేవేందర్ రెడ్డి, చంటి క్రాంతికిరణ్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, టైఫాయిడ్, వైరల్ ఫీవర్ వంటి సీజనల్ వ్యాధుల గురించి సమీక్షించారు. మెదక్ జిల్లా పరిధిలో మొత్తం ఏడు డెంగ్యూ పాజిటివ్ కేసులు నమోదయ్యాయని తెలిపారు. అందులో మెదక్ నియోజకవర్గంలో మూడు, దుబ్బాక నియోజకవర్గం లో రెండు, అందోల్ నియోజకవర్గంలో ఒకటి, నర్సాపూర్ నియోజకవర్గంలో ఒక డెంగ్యూ కేసు నమోదు అయినట్లు తెలిపారు. దోమల పుట్టకుండా, కుట్టకుండా చూడాలని తెలియజేశారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే నిర్వహించాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చందు నాయక్, జిల్లా స్టాటిస్టికల్ అధికారి డాక్టర్ నవీన్, సహాయ మలేరియా అధికారులు కుమారస్వామి, విజయేందర్, కమ్యూనిటీ హెల్త్ అధికారి రహీం పాషా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం చేయాలి

అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వరమే న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్‌రెడ్డి, చంటి క్రాంతికిరణ్ పేర్కొన్నారు. శుక్రవారం మెదక్ కలెక్టరేట్లో జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి 2వ త్రైమాసికంలో 16 కేసులు నమోదు కాగా 8 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, 8 కేసులు ఇన్వెస్టిగేషన్ జరుగుతున్నాయని తెలిపారు. 60 రోజుల్లోగా ఇన్వేస్టిగేషన్ పూర్తి చెసి చార్జ్ షీట్‌దాఖలు చేయాలని సూచించారు. సరియైన ఆధారాలతో సత్వరగా ఇన్వెస్టిగేషన్ పూర్తిచేసి ఛార్జ్‌షీట్ దాఖలు చేస్తూ, ఆర్థిక సహాయాన్ని త్వరగా మంజూరు చేయాలని సూచించారు. అట్రాసిటీ కేసుల విషయంలో ఛార్జ్‌షీట్ పూర్తయిన కేసులను త్వరగా కోర్టులో ప్రొడ్యూస్ చేసి హియరింగ్ వచ్చేటట్లు చేయాలన్నారు. సాక్షులు, ఆధారాలు పూర్తిగా సేకరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. అనంతరం డీవీఎంసీ సభ్యులు మాట్లాడుతూ సివిల్ రైట్స్ డేను ప్రతి నెలా చివరి రోజు నిర్వహించాలన్నారు. అట్రాసిటి బాధితుల ఆర్థిక సాయంగా గత సంవత్సరం రూ. 58 లక్షలు ఖర్చు చేయగా, ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో రూ. 8 లక్షల 35 వేలను ఖర్చు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. సమావేశంలో ఎస్పి రోహిణి ప్రియదర్శిని, నూతన అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, విజయలక్ష్మి, జయరాజ్, డివిఎంసి సభ్యులు రాజు, రాములు, మహేందర్, కైలాష్, ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అమలు చేయాలి

మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

నవతెలంగాణ హవేలీ ఘనపూర్



మెదక్ జిల్లాలో ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అమలు చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించాలని ఎస్పీ రోహిణి ప్రియదర్శిని అన్నారు. మెదక్ రూరల్ సర్కిల్ పరిధి లోని హవేలిఘనాపూర్ పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం ఆమె తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరును ఎస్ఐ శేఖర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఫైళ్లను, రికార్డులను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిర్యాదిదారులతో మర్యాదపూర్వకంగా ఉంటూ వారి సమస్యలను ఓపికతో విని పరిష్కరించాలన్నారు. ప్రతి గ్రామం గురించి అవగాహన కల్గివుండాలన్నారు. నేర దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కేసుల దర్యాప్తులలో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ పద్ధతులను పాటించాలన్నారు. ప్రజలకు మరింత దగ్గరై సేవలు చేయడానికి సీసీ కెమెరాలు ఉపకరిస్తాయన్నారు. కార్యక్రమంలో మెదక్ డి.ఎస్.పి.శ్రీ.సైదులు, ఎస్సై శేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

విస్తారంగా వర్షాలు

- పొంగిపొర్లుతున్న జలాశయాలు
- గుంతలమయమైన రోడ్లు
- కూలుతున్న నివాస గృహాలు







నవతెలంగాణ - మెదక్

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో వర్షాలు దంచికొడుతున్నాయి. గత కొద్దిరోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో మెతుకుసీమ తడిసి ముద్దయ్యాయి. చాలా చోట్ల చెరువులు, కుంటలు, వాగులు, ప్రాజెక్టులు పొంగిపొర్లుతున్నాయి. జిల్లాలో విస్తారంగా కురుస్తున్న వర్షాలతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వరుస వర్షాలకు పలుచోట్ల నివాస గృహాలు కూలిపోగా, రోడ్లు గుంతలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. నీటి ఉధృతి కారణంగా పలు తాండలకు రాకపోకలు నిలిచిపోయాయి. మెదక్ జిల్లాలో 21 మండలాలు, 469 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఈ ఏడాది వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు 257.6 మిల్లీమీటర్ల సగటువర్షపాత నమోదుకావాల్సి ఉండగా 461.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ లెక్కన వర్షం పడాల్సిన దానికంటే 79.0 శాతం అధికంగా కురిసింది. జిల్లా వ్యాప్తంగా 14 మండలాల్లో ఎక్కువగా వర్షాలు కురియగా, 6 మండలాల్లో సాధారన వర్షపాతం, 1 మండలాల్లో లోటు వర్షపాతం నమోదు అయ్యింది. అత్యధికంగా చిల్పిచెడ్ లో 98.0 మిల్లీమీటర్లకు గాను 118.2 నమోదవగా, అత్యల్పంగా మనోహరబాద్ లో 244.2 మి.మి కు గాను 273.4 మిల్లీమీటర్లు కురిసింది. జిల్లాలోని పెద్దశంకరంపేట, రేగోడ్, అల్లదుర్గ్, పాపన్నపేట, హవేలీఘనపూర్, రామాయంపేట, చిన్నశంకరంపేట, మెదక్, కొల్చారం, చిల్పిచేడ్, కౌడిపల్లి, వెల్దుర్తి, తూప్రాన్, మాసాయిపేట మండలాల్లో సాధారణ వర్షపాతం కంటే అత్యధికంగా నమోదవగా, టెక్మాల్, నిజాంపేట్, చెగుంట, నార్సింగ్, నర్సాపూర్, శివ్వంపేట మండలాల్లో సగటు వర్షపాతం నమోదు అయ్యింది. మనోహరబాద్ లో అత్యల్ప వర్షపాతం నమోదు అయింది. అదేవిధంగా పలుచోట్ల వర్షాలకు నివాస గృహాలు కూలాయి. రోడ్లు ధ్వంసమయ్యాయి.

జలకళను సంతరించుకున్న జలాశయాలు

వరుస వర్షాలతో జలాశయాలన్నీ జలకళను సంతరించుకున్నాయి. జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,275 చెరువులు, కుంటలు ఉన్నాయి. ఇందులో 425 చెరువులు, కుంటలు నిండుకుండలా మారి అలుగులు పారుతున్నాయి. మరో 787 పొంగిపొర్లేందుకు సిద్దంగా ఉన్నాయి. 489 చెరువుల్లో 50-75 శాతం నీరు చేరుకున్నాయి, 553 చెరువుల్లో 25 నుంచి 35 శాతం నీరు చేరుకోగా, 21 చెరువుల్లో 25 శాతం వరకు నీరు చేరుకున్నాయి. జిల్లాలోని మంజీర నదీ, హల్దీ వాగుల్లో నీరు ఉధృతంగా ప్రవహిస్తుండగా, జిల్లాలో అతీ పెద్దది అయిన ఘణపురం ప్రాజెక్టు, మెదక్%--%కామారెడ్డి జిల్లాల సరిహద్దులో గల పోచారం ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు చేరి పొంగిపొర్లుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా 2.35 లక్షల ఎకరాల్లో పంటలను సాగు చేశారు. ఆశాజనకంగా వర్షాలు ఉండటంతో రైతులు సాగులో నిమగ్నమయ్యారు. అలాగే అధిక వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమై పలుచోట్ల రైతులు వేసిన పంటలు నీటమునిగి నష్టపోవాల్సి వచ్చింది. జిల్లా వ్యాప్తంగా పంట నష్టం వివరాలను అధికారులు అంచనా వేస్తున్నారు.

నవతెలంగాణ-మద్దూరు

ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మద్దూరు దూల్మిట్ట మండలంలోని అన్ని గ్రామాలలో చెరువులు కుంటలు నిండాయి. చెక్ డ్యాములు మత్తడి పారుతున్నాయి. చెరువులు నిండుకుండలా దర్శనమిస్తున్నాయి. చెక్ డ్యాములు ప్రమాదకరంగా ప్రవహిస్తున్నా రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు. చెరువుల వద్ద మత్తడి పారుతుండడంతో ప్రజలు పట్టుకుంటున్నారు.

నవ తెలంగాణ నర్సాపూర్: నాలుగు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నర్సాపూర్ నియోజకవర్గంలో ప్రజలు అతలాకుతలమవుతున్నారు. అడ్డా కూలీలు, చిరు వ్యాపారులు వర్షాలకు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

రెక్కాడితేగాని డొక్కాడని చిరు వ్యాపారులు అడ్డా కూలీలు పనులు లేక తిండి కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలోని చెరువులు, కుంటల్లోకి భారీగా నీరు చేరుతోంది. చెరువులు, కుంటలు నిండుకుండలా తలపిస్తున్నాయి. వర్షాలకు ప్రజలు బయటకు రావాలంటేనే జంకుతున్నారు. నర్సాపూర్ మున్సిపాలిటీలో పలు కాలనీలో వర్షపు నీరు ఇళ్ల మధ్యలోకి చెరుతోంది. విగ్నేశ్వర కాలనీలో వర్షపు నీరు ఇళ్ల మధ్యలోకి చేరడంతో కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. హైదరాబాద్ వెళ్లే మార్గంలో గల పందివాగు వర్షానికి పొంగిపొర్లుతోంది. అనే గ్రామాలలో వర్షాలకు పాత ఇండ్లు కూలిపోతున్నాయి.

మణిపూర్ సీఎం రాజీనామా చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



మణిపూర్‌లో మహిళలను నగ్నంగా రెండు కిలోమీటర్ల వరకు ఊరేగించి లైంగికదాడి చేసినప్పటికీ.. నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా మౌనంగా ఉన్న మణిపూర్ సీఎం వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎర్రోళ్ల మహేష్, నల్లవల్లి రమేష్‌లు మాట్లాడుతూ.. మణిపూర్‌లో గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగిస్తూ.. వారి శరీర భాగాలు అసభ్యంగా తడుముకుంటూ, బలవంతంగా నెట్టుకుంటూ తీసుకెళ్లడం దుర్మార్గమన్నారు. భారతమాత మాతతో పోలుస్తున్న మహిళలకు రక్షణ కల్పించకపోవడం కేంద్ర ప్రభుత్వం చేతగాని తనానికి నిదర్శనమన్నారు. ఈ కిరాతక అనాగరికత చర్యకు ప్రధాన మంత్రి మోడీ, హోం మంత్రి అమిత్ షా లే బాధ్యత వహించా లన్నారు. నగ్నంగా ఊరేగిస్తున్న సమయంలో కాపాడుకోవడానికి వెళ్లిన బాధితురాలి తమ్ముడి, తండ్రి మీద కిరాతక గ్రూపు దాడి చేసి చంపేయడం దుర్మార్గమన్నారు. మహిళలను గుంపు వద్దకు తీసుకెళ్లి వదిలేసిన పోలీసుల పైన కూడా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. మణిపూర్‌లో శాంతి నెలకొల్పాలని నాగాలకు, కుకీ గిరిజనులకు భద్రత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఘటనలో ఇవి మామూలే అని మణిపూర్ ముఖ్యమంత్రి బిరెన్ సింగ్ మాట్లాడిన మాటలు సరికాదన్నారు. ఈ మాటలు అన్నందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. మణిపూర్ ముఖ్యమంత్రిని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అల్లర్లకు గురైన బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు.

మంత్రి దృష్టికి జహీరాబాద్ సమస్యలు

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ శాసనసభ నియోజకవర్గ పరిధిలో ఉన్న సమస్యలను ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు దష్టికి తీసుకెళ్లినట్టు ఎంఐఎం నియోజకవర్గ ఇన్చార్జి అత్తార్ అహమ్మద్ తెలిపారు. కార్వాన్ శాసనసభ్యులు, సంగారెడ్డి జిల్లా ఇంచార్జి కౌసర్ మొహియుద్దీన్, జహీరాబాద్ మజ్లిస్ పార్టీ అధ్యక్షులు ముహమ్మద్ అత్తర్ అహ్మద్, సదాశివపేట్ మజ్లిస్ అధ్యక్షులు షేక్ గౌస్ పాషాలు శుక్రవారం మంత్రి హరీశ్‌రావును ఆయన స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా జహీరాబాద్ ఉర్దూ మీడియం పాఠశాలల్లో, ఉర్దూ మీడియం జూనియర్ కాలేజీలో, ఉర్దూ మీడియం డిగ్రీ కాలేజీలో లెక్చరర్లు నిమమించాలని మంత్రికి అత్తర్ అహ్మద్ విజ్ఞప్తి చేశారు. లెక్చరర్ల నియామకాలను వేగవంతం చేయాలని కోరారు. జహీరాబాద్‌లోని ముస్లింలకు శ్మశానవాటిక భూమిని త్వరగా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. జహీరాబాద్‌లోని ఉర్దూ మీడియం డీ ఎడ్ కాలేజ్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో అభివద్ధి పనులు చేయించాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా రంజోల్, అల్లీపూర్ , ఫయాజ్ నగర్, ఖాదర్ నగర్, శాంతి నగర్, డ్రైవర్ కాలనీ, ఫరీద్ నగర్, గుల్షన్ నగర్, రామ్ నగర్, గడి, కరీం కాలనీ, భరత్ నగర్‌లో సీసీరోడ్లు, సీసీ డ్రైన్ సౌకర్యం లేనందున ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని మంత్రికి చెప్పారు. ఈ నిర్మాణ పనులు తొందరగా చేయించాలని డిమాండ్ చేశారు. జహీరాబాద్‌లో డబల్ బెడ్ రూమ్ అర్హులైన వారికి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కోహీర్ మండలంలోని కోహీర్ గ్రామంలో సీసీరోడ్లు, సీసీ డ్రైయిన్లు నిర్మించి ప్రజలకు సౌకర్యాలు కల్పించాలన్నారు. అదే విధంగా దిగ్వాల్ గ్రామంలో సీసీ డ్రైయిన్లు, సీసీ రోడ్లు, కోహీర్ గ్రామంలో మూత పడి ఉన్న ముస్లిం కళ్యాణమండపానికి బడ్జెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి హరీశ్‌రావు వీలైనంత వరకు ఈ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మజ్లిస్ పార్టీ సంయుక్త కార్యదర్శి ఆమెర్ బిన్ అబ్దుల్లా, సదాశివపేట్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అర్షద్ లు పాల్గొన్నారు.

రేషన్ షాపులను పరిశీలించిన కేంద్ర విజిలెన్స్ కమిటీ

నవ తెలంగాణ నర్సాపూర్



మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలోని రేషన్ షాపులను శుక్రవారం కేంద్ర విజిలెన్స్ కమిటీ సభ్యులు డాక్టర్ ఉపేందర్, జీ ఎల్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి రేషన్ దుకాణాల ద్వారా బియ్యం ఎలా అందిస్తున్నారని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర విజిలెన్స్ కమిటీ సభ్యులు డాక్టర్ ఉపేందర్, జీ ఎల్ శర్మ లు మాట్లాడుతూ రేషన్ షాపులు సమయపాల పాటించాలని తప్పకుండా కీ రిజిస్టర్ అమలు చేయాలని లబ్ధిదారులకు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలన్నారు.. ఫోర్ట్ ఫైడ్ ప్రాముఖ్యతను ప్రజలకు తెలిసే విధంగా అవగాహన కల్పించాలన్నార. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఆనంద్ కుమార్, మండల అధ్యక్షులు నర్సింలు, నాయకులు జైపాల్,సుధాకర్, గోవర్ధన్ రెడ్డి, రవి గౌడ్,దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీకి రూ.25 కోట్లు మంజూరు

నవ తెలంగాణ జోగిపేట



జోగిపేట మున్సిపాలిటీ అభివృద్ధి కోసం గతంలో రూ.25 కోట్ల ప్రత్యేక నిధులను మంజూరు చేసిన సీఎం కేసీఆర్ తాజాగా మరో రూ.25 కోట్లు టియుఎఫ్ఐడిసి నిధులు మంజూరు చేసినట్టు ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ తెలిపారు. శుక్రవారం రాత్రి ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. జోగిపేట అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినందుకు సీ ఎం కే సి ఆర్ జిల్లా మంత్రి హరీష్ రావు, కే టి ఆర్‌లకు కృతజ్ఞతలు చెప్పారు.

జహీరాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.30 కోట్లు మంజూరు

నవతెలంగాణ జహీరాబాద్

జహీరాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి 30 కోట్ల నిధులను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ నామారవికిరణ్ తెలిపారు. జహీరాబాద్ పట్టణ అభివృద్ధికి రూ.30 కోట్ల నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

మురికి కాలువలు శుభ్రం చేయించిన కౌన్సిలర్

నవతెలంగాణ-జోగిపేట



జోగిపేట మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో పోచమ్మ దేవాలయం నుంచి గౌని చౌరస్తా వరకు ఉన్న ఊరికి కాలువలను మున్సిపల్ సిబ్బందితో శుక్రవారం ఆ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు శుభ్రం చేయించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మురికి కాలువలు నిండి రోడ్లపైకి ప్రవహిస్తున్నాయి. ఇది తెలుసుకున్న కౌన్సిలర్ మున్సిపల్ సిబ్బందికి చెప్పి మురికి కాల్వలో చేరిన చెత్తాచెదారాన్ని శుభ్రం చేయించారు. కాలువలు శిథిలావస్థకు చేరడంతో ప్రతిసారి వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తడంతో త్వరలోనే కొత్తగా మురికి కాలువలు నిర్మాణం చేపట్టనున్నట్లు కౌన్సిలర్ చెప్పారు. వార్డులో వర్షాలకు దెబ్బతిన్న ఇళ్లను కూడా పరిశీలించారు. వార్డు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏమైనా సమస్యలు తలెత్తినట్లయితే తనకు సమాచారం అందించాలని కోరారు.

ఎంబీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్

నవతెలంగాణ-నారాయణఖేడ్



పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంబీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యాన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని యువ నాయకులు మహారెడ్డి రోషన్‌రెడ్డి, డీఎస్పీ వెంకట్ రెడ్డిలు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ అవకాశాన్ని నియోజకవర్గంలోని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈనెల 31వరకు దరఖాస్తులు తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు కూలిన బాధితుడికి చింతా సాయినాథ్ పరామర్శ

నవతెలంగాణ-సదాశివపేట



గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు సదాశివపేట పట్టణంలోని 25వ వార్డుకు చెందిన డీ.చంద్రశేఖర్ అనే వ్యక్తి ఇల్లు గురువారం కూలిపోయింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతా సాయినాథ్ శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బాధితుడికి పదివేల రూపాయలు తక్షణ సహాయం కింద అందజేశారు. ప్రభుత్వం తరఫున అన్ని విధాలా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ శ్రీధర్ రెడ్డి, అశోక్,వీరేశం, మల్లికార్జున్, వేణు, వీరన్న, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన చంద్రశేఖర్‌రెడ్డి



నవతెలంగాణ-నారాయణఖేడ్

మండలంలోని కాంజిపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చందర్ తల్లి ఆకస్మికంగా మృతి చెందింది. విషయం తెలుసుకొని మృతురాలి కుటుంబ సభ్యులను డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఆయనతోపాటు చందర్ మాజీ సర్పంచ్, శంకర్, నారాయణ జాదవ్, రమేష్ , రాజు జాదవ్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితాపై బీఎల్‌ఓలకు అవగాహన

నవతెలంగాణ-ఝరాసంగం



ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు దొరలకుండా బిఎల్వోలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని నాయబ్ తహసీల్దార్ రాజిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని 33 రెవెన్యూ గ్రామాల బిఎల్ఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటర్ జాబితాలోని దరఖాస్తులలో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్త ఎలా తీసుకోవాలి అనే అంశంపై జహీరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రొఫెసర్లు శకుంతల, ఆయేషా బేగం లతో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణ అనంతరం బి ఎల్ఓలకు పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామారావు, సర్వేయర్ నర్సింలు, బిఎల్వోలు పాల్గొన్నారు.

పరిశ్రమల్లో స్థానికులకు పని కల్పించాలి



నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని బొంతపల్లి, దోమడుగు, అన్నారం, గుమ్మడిదల తదితర గ్రామాల్లో నెలకొల్పుతున్న పరిశ్రమల్లో చుట్టుపక్కల గ్రామాల్లోని నిరుద్యోగులకు పని కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే.రాజయ్య డిమాండ్ చేశారు. స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. పరిశ్రమలు వస్తే స్థానికులకు ఉద్యోగాలు వస్తాయని ఎంతో ఎదురు చూస్తున్న వాళ్లకు నిరాశే మిగులుతున్నదన్నారు. స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని సుప్రీంకోర్టు అనేకసార్లు చెప్పిందని, ప్రభుత్వాలు కూడా చెప్పాయ న్నారు. స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా ఇతర రాష్ట్రాల కార్మికులను తెచ్చు కొని శ్రమ దోపిడీ చేస్తున్నారన్నారు. వాళ్ళకు ఎటువంటి కార్మిక చట్టాలు అమలు చేయకుండా కోట్ల రూపాయలను కాంట్రాక్టర్లు, యాజమాన్యాలు సంపాదిం చుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ కార్మికులకు కనీసం వేతనం, పే స్లిప్ కూడా ఇవ్వడం లేదన్నారు. చుట్టుపక్కల గ్రామాల నిరుద్యోగులు పని కోసం వెళ్తే.. స్థానికులకు పని లేదంటున్నారని మండిపడ్డారు. మండల, జిల్లా కార్మిక శాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని స్థానికులకు పని కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. స్థానికులకు ఉద్యోగాలు కల్పించకపోతే భవిష్యత్తులో సీఐటీయూ ఆధ్వర్యంలో పరిశ్రమల వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

అర్హులందరికీ దళితబంధు ఇవ్వాలి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీలోని అర్హులైన వారందరికీ దళితబంధు ఇవ్వాలని బొల్లారం బీజేపీ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో దళిత ఓకర్లను ఆకర్షించడానికి సీఎం కేసీఆర్ ఈ దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. నిరుపేద అర్హులకు, డిగ్రీలు చేసి ఖాళీగా ఉన్నవారికి ఈ పథకాన్ని వర్తింపజేయాలన్నారు. అంతేకానీ కొందరికి ఇచ్చి మరికొందరికి ఇవ్వకపోవడంతో.. దళితల మధ్య బేదాభిప్రాయాలు వస్తున్నాయన్నారు. కాబట్టి అర్హులైన ప్రతీ కుటుంబానికి దళితబంధు ఇవ్వాలన్నారు. అలాకాకుండా అధికార పార్టీలో ఉన్న నాయకుల వెంబడి తిరిగే బీఆర్ఎస్ కార్యకర్తలకే ఇస్తే.. దళితులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

వట్‌పల్లి ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన కోటేశ్వరరావు



నవతెలంగాణ-వట్‌పల్లి

వట్‌పల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా ఏ.కోటేశ్వరరావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన అంబర్యా బాధ్యతలు అప్పగించిన అనంతరం బదిలీపై మనూరు పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్సై కోటేశ్వరరావు మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణ కు అన్ని వర్గాల వారి సహకారం అవసరమన్నారు. అవినీతిపరులు ఎంతటి వారైనా చట్ట ప్రకారము చర్యలు తీసుకోకతప్పదన్నారు. కాగా ఈ రహదారి గుండా వెళ్తున్న ఇసుక లారీల పట్ల దృష్టి పెట్టి.. పరిమితికి మించి ఇసుకను తరలిస్తున్న వాహనాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

పొంగిన వాగులు.. మునిగిన పంటలు

నవతెలంగాణ-వట్‌పల్లి



రాష్ట్రవ్యాప్తంగా దంచికొడుతున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. శుక్రవారం అర్ధరాత్రి పెద్ద వాన దంచి కొట్టడంతో ఒక్కసారిగా వాగులు, వంకలు, చెరువులు పొంగి పొర్లడంతో పంట చేన్లన్నీ నీట మునిగాయి. లోతట్టు ప్రాంతాల్లోని వరదనీటితోపాటు వాగుల కట్టలు కొట్టుకుపోవడంతో ఎటు చూసినా వరద నీరే కనిపిస్తున్నది. తెల్లారేసరికి పంట చేన్లన్నీ నీట మునగడంతో రైతన్న కన్నీరు పెడుతున్నాడు. కాగా శుక్రవారం జరిగిన సంతలో సుమారు 20 గ్రామాల ప్రజలు వర్షానికి తడుస్తూనే కూరగాయలు కొనాల్సి వచ్చింది.



గుర్తుతెలియని శవం లభ్యం

నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని కోర్పోల్, లింగంపల్లి గ్రామాల సరిహద్దుల్లో ఉన్న సింగూరు వరద కాలువలో ఓ గుర్తు తెలియని మహిళ శవం లభ్యమైంది. మృతదే హా న్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పుల్కల్ ఎస్సై విజయ్ కుమార్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతు రాలి వయస్సు సుమారు 45 ఉంటుందని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి నట్టు చెప్పారు. మృతురాలి వివరాలు తెలిస్తే.. 8712656754కు సమాచారం ఇవ్వాలన్నారు.

భారీ వర్షాలకు కూలిన ఇల్లు



నవతెలంగాణ-గుమ్మడిదల

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలోని బొంతపల్లి గ్రామంలో ఆటుగళ్ల సుధాకర్ పెంకుటిల్లు కూలిపోయింది. ఇప్పటికే తాను పక్షవాతంతో బాధపడుతున్నాని.. ఇప్పుడు గూడు కూడా లేకుండా పోయిందని బాధితుడు వాపోయాడు. ప్రభుత్వమే డబుల్ బెడ్ రూం ఇల్లు కేటాయించి ఆదుకోవాలని కోరుతున్నాడు.

కాగా మండలంలోని పలు గ్రామాల్లో పురాతనమైన ఇండ్లలో ఉంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో మండలాధికారులు విఫలమయ్యారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వెంటనే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆశ్రయం కల్పించాని కోరుతున్నారు.

తప్పుల్లేకుండా ఓటరు జాబితా రూపొందించాలి

- పెండింగ్ దరఖాస్తులు ఈనెల 24 లోగా పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

నవతెలంగాణ-సంగారెడ్డి



ఎలాంటి తప్పుల్లేని ఆరోగ్యకరమైన ఓటరు జాబితాను రూపొందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లతో ఓటరు జాబితా రూపకల్పన, ఫారం 6,7,8 డిస్పోజల్, ఈరోల్ అప్షేషన్, ధరణి, జీవో 58 ,59 దరఖాస్తుల పురోగతి, హౌస్ సైట్ డిస్ట్రిబ్యూషన్, తదితర అంశాలపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇంటింటి సర్వేలో, ఆన్‌లైన్ ద్వారా వచ్చిన ఫారం 6, 7, 8 కింద వచ్చిన దరఖాస్తులను జూలై 24లోగా ప్రాపర్‌గా డిస్పోజల్ చేయాలన్నారు. ఓటరు జాబితా నుంచి తొలగించిన ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరణ పూర్తి చేయాలని, ఓటరు జాబితా నుంచి తొలగించిన ఓటర్ల వివరాలకు సంబంధించి కారణాలను స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. ఒకే ఇంటిలో ఆరుకన్నా అధికంగా ఉన్న ఓటర్ల వివరాల ధృవీకరణను పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌళిక వసతులు ఉండాలని, పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపుల ఏర్పాటు, లైటింగ్, తాగునీరు, అవసరమైన ఫర్నీచర్, టాయిలెట్లు, ఇతర సదుపాయాలు ఉండే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ విషయమై పొలిటికల్ పార్టీలతో సమావేశాన్ని నిర్వహించి నిర్ధారించాలని సూచించారు. ఒక పోలింగ్ కేంద్రంలో 1500 ఓటర్లు దాటితే మరో పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గం వారిగా ప్రణాళిక తయారు చేసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన సిబ్బంది, అందుబాటులో ఉన్న సిబ్బంది, వారికి శిక్షణ తదితర అంశాలతో సంపూర్ణ సమాచారంతో ప్రణాళిక రూపొందించాలన్నారు. స్వీప్ యాక్షన్ ప్లాన్ ప్రతి నియోజకవర్గం వారీగా తయారు చేయాలని, స్వీప్ కార్యక్రమాలు విస్తృతం చేయాలని, సమస్యాత్మక, ఓనరబుల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించాలన్నారు. ఈవీఎం మొబైల్ డెమోనిస్ట్రేషన్ సెంటర్ షెడ్యూల్ రూపొందించాలని ఈఆర్వోలకు సూచించారు. దివ్యాంగుల ఓటరు జాబితాను తీసుకోవాలన్నారు. 80 పైబడిన వయసుగల ఓటర్ల జాబితాను పరిశీలించాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రం వారీగా పురుషులు, మహిళల ఓటర్ల వివరాలు వయస్సు వారీగా, జనాభా నిష్పత్తి వివరాలు, లింగ నిష్పత్తి నివేదికలు తయారు చేయాలన్నారు. ధరణి పెండింగ్ దరఖాస్తు లన్నింటినీ వారంలోగా పరిష్కరించాలని, ఆర్‌డిఓల స్థాయిలో స్పెషల్ డ్రైవ్‌గా చేపట్టి పూర్తి చేయాలని కోరారు. జీవో 58, 59 క్రింద వచ్చిన దరఖాస్తులను ఈ నెల 24 లోగా వెరిఫికేషన్ పూర్తి చేసి, ఆమోదించిన దరఖాస్తులన్నింటిని అప్లోడ్ చేయాలని సూచించారు. ఈనెల 30లోగా ఇళ్ల పట్టాల పంపిణీ పూర్తి కావాలని తెలిపారు. ఆదిశగా ఆయా గ్రామం, మండలం వారీగా ప్రభుత్వ భూములను గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ నగేష్, ఆర్‌డిఓలు రవీందర్ రెడ్డి, పాండు, వెంకారెడ్డి, తహశీల్దార్లు, కలెక్టరేట్ ఏఓ, సంబంధిత సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో కంప్లైంట్ కాల్‌సెంటర్ ఏర్పాటు

జిల్లా కలెక్టరేట్‌లో ఎన్నికలకు సంబంధించి ఈవీఎం, వీవీ ప్యాట్‌లపై అవగాహన, ఓటర్ జాబితా, ఫారం 6,7,8 లకు సంబంధించిన సందేహాల నివృత్తికి టోల్ ఫ్రీ నెంబర్ 1950తో కాల్ సెంటర్ ఏర్పాటు చేశామని కలెక్టర్ డాక్టర్ శరత్ తెలిపారు. ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు పనిచేస్తుందన్నారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి ఎన్నికలకు సంబంధించిన ఓటరు జాబితా, ఓటర్ నమోదు, మార్పులు చేర్పులు, తొలగింపులు తదితర విషయాల్లో సందేహాలుంటే నివృత్తి చేసుకోవచ్చన్నారు. అదేవిధంగా ఫిర్యాదులు కూడా చేయవచ్చన్నారు.

కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు

- హెల్ప్‌లైన్ నెంబర్ 08455-272233

నవతెలంగాణ-సంగారెడ్డి

భారీ వర్షాల దృష్ట్యా జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్టు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షాల వలన ఏమైనా అనుకోని సంఘటనలు, అత్యవసర పరిస్థితులు ఎదురైతే కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నెంబర్ 08455-272233కు ఫోన్‌చేసి తెలపాలన్నారు. కంట్రోల్ రూమ్ 24 గంటలు పనిచేస్తుందని, మూడు షిఫ్ట్‌ల్లో పనిచేసేలా సిబ్బందిని నియమించామన్నారు. ఈ కంట్రోల్ రూమ్‌లో రెవెన్యూ శాఖ సిబ్బందితోపాటు, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బి, పంచాయతీ, మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖ, విద్యుత్, వ్యవసాయ, ఉద్యాన, నీటి పారుదల, పశు సంవర్ధక, పోలీస్ శాఖల సిబ్బంది విధుల్లో ఉంటారన్నారు.



కలెక్టర్‌ను కలిసిన అదనపు కలెక్టర్లు

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లాకు బదిలీపై వచ్చిన అదనపు కలెక్టర్లు బి.చంద్రశేఖర్, ఆర్.డి.మాధురి శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. వారికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపి, సాదరంగా ఆహ్వానించారు.

జహీరాబాద్‌లో కలెక్టర్ సుడిగాలి పర్యటన



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ శుక్రవారం సుడిగాలి పర్యటన నిర్వహించారు. భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాల్లోని ఇండ్లలోకి నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నా రని.. కాగా ఆయా కాలనీల్లో నాళాలను ఆక్రమించుకున్న వెంచర్ యజమానులపై కేసులు నమోదు చేసి తక్షణమే నాలాలన్నింటిని పునరుద్ధరించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావుతో పాటు ఆర్డీఓ వెంకరెడ్డిలతో పలు కాలనీలను సందర్శించారు. వసంత్ విహార్‌కాలనీ, ఇంద్రప్రస్థ కాలనీ, గడి హరిజనవాడల్లో నూతనంగా వెలుస్తున్న వెంచర్లలో సహజంగా వరదనీరు వెళ్ళే వాగులను, కాలువలను వెంచర్ నిర్వాహకులు మళ్ళించడంతో వరద నీరు ఆయా కాలనీల్లో చేరిందని తెలిపారు. అక్కడున్న స్థానికులతో మాట్లాడి ముందు వరద నీళ్లు వెళ్లేలా నాళాలన్నింటిని పునరుద్ధరించాలని.. ఎవరైనా అడ్డువస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆర్డీవోకు ఆదేశించారు. ప్రతీ సంవత్సరం ఈ ప్రాంతాల్లోనే ముంపు సమస్య వస్తున్నదని.. సమస్య వచ్చినప్పుడే అధికారులు పర్యటనలు చేసి మమ అనిపిం చుకుంటున్నారే తప్పా, శాశ్వత పరిష్కారం చూపించడం లేదని ఆయా కాలనీకు చెందిన ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసు కువచ్చారు. కాగా ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి, బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, నాయ కులు గుండప్పయాదవ్, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సాంకేతికతతో మరిన్ని సవాళ్లు

నవతెలంగాణ-పటాన్‌చెరు



అందుబాటులోకి వస్తున్న నూతన సాంకేతికత వల్ల మనం మరిన్ని సవాళ్లను ఎదుర్కోక తప్పదని, అది కొత్త ఉత్పత్తులతో రావడమే గాక అప్పటికే ఆ రంగంలో ఉన్నవారిని కలవరపెట్టడం ఖాయమని టెలికాం నియంత్రణ సంస్థ (ట్రాయ్) చెర్మన్ డాక్టర్ పీడీ వాఘేలా అన్నారు. ట్రాయ్ కార్యదర్శి వి.రఘునందన్ తో కలిసి గీతం హైదరాబాద్ అధ్యాపకులతో శుక్రవారం ఆయన ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మనం పరిశోధనపై దృష్టి పెట్టకపోతే, అంతర్జాతీయ విలువ మార్పు వ్యవస్థలో ఇమడలేమని, ఈ వ్యవస్థలో భారత స్థానం అంత బలంగా లేదన్నారు. కమ్యూనికేషన్, ప్రసారాలలో ప్రాథమిక పరిశోధనలో మనం వెనుకబడ్డా, ఆచరణాత్మక పరిశోధనలో మాత్రం బలంగా ఉన్నట్టు చెప్పారు. ట్రాయ్ ప్రభుత్వం కాదని, కేవలం నియంత్రణ సంస్థ మాత్రమేనని, అయితే టెలికాం టారిఫ్లను మార్కెట్లోని సర్వీస్ ప్రొవైడర్లకే వదిలివేశామని, అందువల్లనే ప్రపంచంలోని చాలా దేశాలకన్నా తక్కువ ధరకు 170 కోట్ల మందికి మొబైల్ సేవలను అందించగలుగుతున్నట్టు సభికుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. ఏదైనా కొత్త సేవలు, కొత్త సర్వీస్ ప్రొవైడర్లు వచ్చినప్పుడు, తాము ప్రభుత్వానికి తగు సిఫారసులు చేస్తామన్నారు. కృత్రిమ మేథ (ఏఐ) గురించి మాట్లాడుతు ఏఐలో సమగ్ర పర్యావరణ వ్యవస్థను ప్రతిపాదించిన ప్రపంచంలోని కొన్ని దేశాలలో మనమూ ఒకరమని చెప్పారు. ఇది విద్య ఆరోగ్య రంగాలలో సహాయపడుతోందని, అపారమైన ప్రయోజనాలను కలిగి ఉందన్నారు. మనదేశం ఏఐ, ఆగ్మెంట్ రియాలిటీ (ఏఆర్), వర్చువల్ రియాలిటీ (వీఆర్) రోబోటిక్స్, యంత్రం నుంచి యంత్రంలోకి (ఎంఎల్) ప్రవేశించడం వంటి రంగాలన్నింటిలోకి భారత్ ప్రవేశిస్తోందని చెప్పారు. ఈ సాంకేతికల వల్ల కొన్ని ప్రతికూలతలున్నా, వాటిని అధిగమించి సానుకూలతతో సమతుల్యం చేయడానికి యత్నిస్తున్నామన్నారు. భారతదేశం డిజిటిల్ ఆర్థిక వ్యవస్థ మూడేళ్ల క్రితం నిరుత్సాహంగానే ఉన్నా, ప్రస్తుతం మొత్తం ఆర్థిక వ్యవస్థలో 15 శాతానికి చేరినట్టు హర్షధ్వానాల మధ్య డాక్టర్ వాఘేలా వెల్లడించారు. మరో ఐదు, పదేళ్లలో చెప్పుకోదగ్గ మార్పును చూడబోతున్నట్టు విశ్వాసం వెలిబుచ్చారు. ప్రపంచంలోనే రెండో అతి పెద్ద టెలికాం రంగం మనదని, తాము డిజిటల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా తొమ్మిది సమాంతర వ్యవస్థలైన కమ్యూనికేషన్, మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నట్టు ప్రకటించారు. అప్లికేషన్ల రూపంలో యూపీఐని ప్రజలకు అందుబాటులోకి తేవడం వల్ల ప్రపంచంలోనే 40 శాతం డిజిటల్ లావాదేవీలు మనదేశంలో జరుగుతున్నట్టు హర్షాతిరేకాల మధ్య వెల్లడించారు. ఈ యూపీఐని మరో 20 దేశాలు అమలు చేస్తున్నాయన్నారు. మన డిజిటల్ టెక్నాలజీని సార్క్ ఆఫ్రికాతో పాటు ఐరోపా దేశాలకు కూడా అందజేస్తున్నట్టు వాఘేలా చెప్పారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-సంగారెడ్డి



గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.శరత్‌కు శుక్రవారం వినతి సమర్పించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులు, ఉద్యోగులు, సిబ్బంది తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గత 16 రోజులుగా సమ్మె చేస్తున్నారిని, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులలో 80 శాతం మంది దళితులు బలహీన వర్గాల వాళే పనిచేస్తున్నారన్నారు. వారిని వెంటనే పర్మినెంట్ చేయాలన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం రూ.19500 వెంటనే అమలు చేయాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి యూనియన్లతో చర్చించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి. అశోక్, తెలంగాణ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు నరసింపరెడ్డి, టీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వేణుగోపాల్ , అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి ప్రవీణ్ ,సమత సైనిక్ దళ్ జిల్లా ఉపాధ్యక్షులు గైని బస్వరాజ్, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు దాసు, నాయకులు పోతురాజు పవన్, విల్సన్, తదితరులు పాల్గొన్నారు.

యుద్ధ ప్రాతిపధికన పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలి



నవతెలంగాణ-జహీరాబాద్

గత మూడ్రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి జలమయమైన వార్డుల్లో పర్యటించి రోడ్లపై పేరుకుపోయిన బురద, చెత్తను తక్షణమే శుభ్రపరచాలని ఎమ్మెల్యే మాణిక్ రావు మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం జహీరాబాద్ పట్టణంలోని పలు వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి చంద్రతో కలసి ఎమ్మెల్యే సందర్శించారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఎక్కడెక్కడ తీవ్ర సమస్యలు ఉన్నాయో గుర్తించి.. వరదనీరు సాఫీగా పోయేవిధంగా చర్యలు చేపట్టాలని, ఎప్పటికప్పుడు సహాయక చర్యల్లో నిమగ్నమై ఉండాలని అధికారులకు సూచించారు. ప్రజలు తడి చేతులతో ఇనుప వస్తువులను, కరెంట్ తీగలను, ఫ్రీజ్‌లను తాకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అందరూ ఇండ్లల్లోనే ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ గుండప్ప, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రంగ అరుణ్‌కుమార్, ఇజ్రాయేల్ బాబీ, మున్సిపల్ కమిషనర్, డీఈ, వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాలను సందర్శించిన కార్పొరేటర్



నవతెలంగాణ-రామచంద్రాపురం

గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి రామచంద్రాపురం డివిజన్‌లోని పలు కాలనీలు జలమయమయ్యాయి. కాగా కార్పొరేటర్ పుష్ప నాగేష్ అధికారులతో కలిసి లోతట్టు ప్రాంతాలను శుక్రవారం సందర్శించారు. సాయినగర్, రామచంద్రారెడ్డి నగర్ కాలనీలోని లోతట్టు ప్రాంతాలలో వర్షానికి డ్రైనేజీ పైపులు నిండి రోడ్లపైకి, ఇంట్లోకి నీరు భారీగా వచ్చి చేరింది. అది తెలుసుకున్న కార్పొరేటర్ మాన్సూన్ టీం, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సందర్శించి నీటిని తొలగించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. వర్షాలు కురుస్తున్న సమయంలో అత్యవసర పరిస్థితులలో తప్ప మామూలుగా బయటకు రాకూడదని ప్రజలను కోరారు. ఎవరికి ఎటువంటి సమస్య వచ్చిన తమను సంప్రదిందిస్తే వెంటనే అధికారులను పంపించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అధికారులు కూడా ప్రజలకు అందుబాటులో ఉండి విపత్తులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ నరేందర్, ఏఈ ప్రభు, జలమండలి డిజీఎం శివకృష్ణ, కాలనీవాసులు నాగభూషణం, యాదయ్య, వీరస్వామి, వాసుదేవ్, భుజంగ రెడ్డి, శ్రీనివాస్, మధు, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మల్లికార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నారాయణఖేడ్



పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు కిష్టారెడ్డి నివాసంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్‌రెడ్డి, పార్టీ జిల్లా నాయకులు సుధాకర్‌రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు వినోద్ పటేల్ మాట్లాడుతూ.. ఒక దళిత బిడ్డకు ఏఐసీసీ అధ్యక్ష పదవి ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. ఆయన ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ టీసీలు పండరి రెడ్డి, ఏసులు సర్పంచ్ తూర్యా వాడ గావ్, నారాయ ణ జాదవ్. అంజయ్య చందర్ పాటిల్, హనుమంతు. మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజు, చందర్ పటేల్, బాప్ పటేల్, అర్జున్ మాజీ ఎంపీటీసీ, శ్రీకాంత్ ఎస్సీ సెల్ అధ్యక్షులు, రాజు రాథోడ్, అల్లా బక్షి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అలుగులు పారుతున్న చెరువులు





నవతెలంగాణ-జిన్నారం, జోగిపేట

గత రెండ్రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండల కేంద్రమైన జిన్నారంలో గల స్థానిక అక్కమ్మ చెరువు, అందోల్ మండల పరిధిలోని అన్నాసాగర్ పెద్ద చెరువు అలుగు పారుతున్నది. దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఆయా మండలాల్లోని వివిధ గ్రామాల్లో గల చెరువులు కుంటలు పూర్తిగా జల కలను సంతరించు కున్నాయి. ఇక వర్షాలు తగ్గుముఖం పడితే వ్యవ సాయ పనులు చేసుకుంటామంటూ రైతులు చెబుతున్నారు. కాగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల రైతులు ఇంటికే పరిమితమయ్యారు. కాగా జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు తన సొంత గ్రామమైన వావిలాల చెరువులో జలకలను చూసి సంతోషం వ్యక్తం చేశారు. చెరువును పరిశీ లించిన అనంతరం చెరువులోని ఓ చేపను సరదాగా పట్టుకు న్నారు. చెరువులో చేపల వృద్ధి బాగా జరిగిందంటూ మత్స్య కారులను, గ్రామస్తులను ప్రశంసించారు. జోగిపేట మండ లంలో వర్షాలకు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే అందోల్- జోగిపేట ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటుచేసిన హెల్ప్ లైన్ నెంబర్ 7569069142 సమాచారం ఇవ్వాలని ఆర్డీవో పాండు తెలిపారు. కాగా జిన్నారంలో చెరువుల పరిశీలనలో బిక్షపతి, యాదగిరి, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-జిన్నారం



ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిన్నారం పోలీస్ స్టేషన్ సబ్- ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ విజయరావు సూచించారు. అత్యవసరమైతే తప్పా ఇళ్లలోంచి బయటకు రావద్దన్నారు. విద్యుత్ స్తంభాలను తాకొద్దని సూచించారు. చిన్న పిల్లలను అస్సలు బయటికి పంపొద్దని విజ్ఞప్తి చేశారు. వాహనాల్లో వెళ్లేటప్పుడు నెమ్మదిగా వెళ్లాలని సూచించారు. పాత ఇళ్ళలో ఉండే మరింత అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సాయం కోసం డయల్ 100కి ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం

నవతెలంగాణ-అమీన్‌పూర్



భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అమీన్‌పూర్ మున్సిపాలిటీ తరఫున అన్ని జాగ్రత్తలు తీసుకు ంటున్నామని మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండు రంగారెడ్డి తెలిపారు. ప్రధానంగా వరద ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తునా ్నమన్నారు. ఆయా కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమన్వయం చేసుకుంటూ జాగ్రత్తలు సూచించి నట్టు చెప్పారు. ప్రధానంగా వరద కాలువలు, డ్రైనేజీల సమీపంలో ఉన్న కాలనీల్లో ఇళ్లలోకి నీరు చేరకుండా మున్సిపాలిటీ సిబ్బందితో చర్యలు తీసుకుంటున్నామన్నారు. అపార్ట్మెంట్ల సెల్లార్లలో నీరు చేరకు ండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికే సెలవులు ప్రకటించిందని, అత్యవసర పరిస్థితుల్లో తప్ప మిగతా సమయంలో బయటకు రాకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలలో మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, వివిధ శాఖల అధికారులతో కలిసి చైర్మెన్ పాండురంగా రెడ్డి పర్యటించారు.

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే



నవతెలంగాణ-రేగోడు : వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ కూతురు త్రిష అన్నారు. పల్లె పల్లెకు త్రిషమ్మ కార్యక్రమం సందర్భంగా శుక్రవారం మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఆమె పర్యటించి, ప్రతి ఒక్కరిని ఆప్యాయతగా పిలుస్తూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కొండాపురం మాజీ సర్పంచ్ సంగమేశ్వర్ పటేల్, జెడ్పీటీసీ యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దిగంబరావ్, కోఆప్షన్ సభ్యులు చోటు బాయ్, పీసీసీ సభ్యులు మున్నూరు కిషన్, వైస్ ఎంపీపీ వినీల వీరప్ప, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు నాగిరెడ్డి నాయకులు బసవరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పీరియా నాయక్, సంగ నాయక్, జగిర్యాల సర్పంచ్ నరసింహులు, జగిరేల యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు నాగప్ప , కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సంగమేశ్వర్ , కాంగ్రెస్ పార్టీ రేగోడ్ గ్రామ అధ్యక్షుడు శంకరప్ప, మాజీ ఎంపీటీసీ గాండ్ల నర్సింలు, నాయకులు రాజు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

మనోహరాబాద్‌లో డ్రైడే

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన




నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

వర్షాకాలం కావడంతో ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పి.హెచ్.సి వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. శుక్రవారం డ్రైడేలో భాగంగా మనోహరాబాద్ మండల కేంద్రంలోని ఒకటి రెండు వార్డులలో ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాలలో నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డ్రమ్ములలో కానీ, టైర్లలో కానీ నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని తెలిపారు. నీరు నిల్వ ఉండడంతో దాంట్లో దోమలు పెరిగిపోయి రోగాలు వ్యాపించే ప్రమాదం ఉంటుందని, శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది బాల నరసయ్య, సాలు బాయ్, సూపర్వైజర్లు శారద, కృష్ణ, ఏఎన్ఎం వినోద, లక్ష్మి, కార్యదర్శి రూప గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చేతిలో చిప్ప చెవిలో పువ్వు

వినూత్న రీతిలో జీపీ కార్మికుల నిరసన



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయతీ కార్మికులు రోజుకో విధంగా వినూత్న రీతిలో నిరసన తెలుపుతున్నారు. బుధవారం వర్షంలో నిలబడి నిరసన తెలుపగా గురువారం రోడ్డుపై నాట్లు వేసుకుంటూ నిరసన తెలిపారు. శుక్రవారం వినూత్నంగా చేతిలో చిప్ప చెవిలో పువ్వులతో కార్మికులు నిరసన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తమ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నిరసన కార్యక్రమాలు 16వ రోజుకు చేరుకుంది. శుక్రవారం బస్టాప్ నుంచి చౌరస్తా వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన గ్రామ పంచాయతీ సిబ్బంది చేతిలో చిప్ప, చెవిలో పువ్వు పెట్టుకొని వినూత్న రీతిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ మాట్లాడుతూ ప్రతినిత్యం ప్రజల బాగోగుల కోసం కష్టపడి పని చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ సమ్మె చేపడుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్మికులు పాల్గొన్నారు

కుట్టు మిషన్ దరఖాస్తు గడువు పెంచాలి

నియోజకవర్గ మసాజిద్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ మౌలానుద్దీన్



నవతెలంగాణ-నార్సింగి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మైనారిటీ మహిళలకు స్వయం ఉపాధి నిమిత్తం అందిస్తున్న కుట్టు మిషన్ల ధరఖాస్తు గడువు పెంచాలని దుబ్బాక నియోజకవర్గ మసాజిద్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ మౌలానుద్దీన్ కోరారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేద మైనార్టీ కుటుంబాలకు ఉచితంగా కుట్టు మిషన్ అందిస్తామని ప్రకటించడం చాలా సంతోషకరమన్నారు. కానీ, అధికారుల నిర్లక్ష్యం మూలంగా దుబ్బాక నియోజకవర్గంలో మైనార్టీలకు సమాచారం అందక పోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కావున ఉన్నతాధికారులు స్పందించి నిరుపేద కుటుంబాలకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు పెంచాలని కోరారు. మైనార్టీలకు ప్రత్యేక నిధులు కేటాయించి, మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు అందించడం పట్ల సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కుట్టు మిషన్ల సంఖ్య ఇరవై వేల నుంచి లక్షకు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ మసాజిద్ కమిటీ అధ్యక్షుడితో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నందిగామలో మత్తడి పారుతున్న సాయ చెరువు



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల కేంద్రంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండల పరిధిలోని నందిగామ సాయి చెరువు నిండికుండలా మారింది. ఈ మేరకు అలుగుపారడంతో గ్రామస్తులు చెరువు వద్దకు చేరి సెల్ ఫోన్‌లో సెల్ఫీలు దిగుతూ వారి ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు. మండలంలోని అన్ని చెరువులలో దాదాపుగా చెరువులు నిండుతున్నాయి. చేపలు పట్టడానికి బెస్తవారు ఉత్సాహం చూపుతున్నారు . వారికి ఉపాధి కూడా దొరుకుతుంది. ఈ వర్షాకాలం మొదటి నెలలోనే వర్షాలు కురిసి అలుగులు పారడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ వారి వారి వ్యవసాయ పనులలో నిమగ్నమయ్యారు.

పత్తి చేనులో నీరు నిలువ లేకుండా చూసుకోవాలి



నవ తెలంగాణ-టేక్మాల్

భారీ వర్షాల కారణంగా పత్తి పంటలు దెబ్బతినే ఆస్కారం ఉందని శంకరంపేట ఏడిఏ రాంప్రసాద్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పల్లి గ్రామంలో రైతు విట్టల్ పత్తి పంటను పరిశీలించారు. అనంతరం రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్నందువల్ల , చేలలో నీరు నిలువ లేకుండా, దిగువ ప్రాంతాలకు మళ్లించాలని ఆయన సూచించారు. నీరు నిల్వ ఉంటే పత్తి పంట దెబ్బతింటుందని, దిగుబడి రాదని చెప్పారు. పంటను కాపాడుకోవాలంటే వర్షం తగ్గిన తర్వాత కాపర్ ఆక్సిక్లోరైడ్ 3గ్రాములు లీటర్ నీటికి కలిపి మొక్కల మొదలు తడిచే విధంగా పిచికారి చేసుకోవాలన్నారు. 19-19-19 లేదా 13-0-45(మల్టి కె) 10 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు.

15 రోజుల్లో భవన నిర్మాణం పూర్తి చేయాలి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

గ్రామంలో నిర్మిస్తున్న పంచాయతీ భవన నిర్మాణాన్ని 15 రోజుల్లో పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఏఈ మధు సూచించారు. శుక్రవారం మండలంలోని కోనాయిపల్లి పిటి గ్రామాన్ని ఆయన సందర్శించారు . ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు భాషా బోయిన చంద్రశేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ భవన నిర్మాణాన్ని అన్ని హంగులతో చేపడుతున్నట్టు తెలిపారు. భవన నిర్మాణంపై ఏఈ మధు సంతృప్తి వ్యక్తం చేశారు.

నెల రోజులు అవుతున్నా అందని రేషన్ బియ్యం

నిరుపేదలు బతికేది ఎట్లా?
వెంటనే రేషన్ బియ్యం పంచాలని గ్రామస్తుల వేడుకోలు



నవతెలంగాణ-నిజాంపేట

చౌక ధరల దుకాణాలలో బియ్యం నిల్వలు లేక నిరుపేదలు ఇబ్బందులు పడుతున్నారు. బియ్యం ఇచ్చే గడువు ముగిసినా ఇప్పటిదాకా స్టాకు దుకాణాల్లోకి చేరకపోవడం అధికారుల నిర్లక్ష్యమేనని తెలుస్తోంది. ప్రతినెల ఒకటి నుంచి రేషన్ షాపుల్లో లబ్ధిదారులకు బియ్యం అందించాల్సి ఉంటుంది. కానీ ఈ నెల 21వ తేది వచ్చినా మండల కేంద్రంలో చౌకదారుల దుకాణాలు తెరుచుకోవడం లేదు. బియ్యం ఎప్పుడు ఇస్తారో తెలియని పరిస్థితుల్లో షాపుల చుట్టూ లబ్ధిదారులు తిరుగుతున్నారు. ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలో 21 రోజులు గడిచిన బియ్యం స్టాక్ రాకపోవడంతో లబ్ధిదారులకు జవాబు చెప్పలేక దుకాణాలు మూసి ఉంచుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి త్వరితగతిన రేషన్ షాపులకు బియ్యం సరఫరా చేసి లబ్ధిదారులకు బియ్యం అందించేలా చూడాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

20వ వార్డులో ఆరోగ్య శిబిరం ప్రారంభం

నవతెలంగాణ-మెదక్ టౌన్

జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలోని 20వ వార్డులో వైద్య ఆరోగ్య శిబిరాన్ని మున్సిపల్ చైర్మెన్ చంద్రపాల్ ప్రారంభించారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వార్డు ప్రజలందరికీ కూడా ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండడానికి ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఎలాంటి అస్వస్థకు గురైనా శిబిరాన్ని సందర్శించి మందులు తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ లక్ష్మీనారాయణ గౌడ్, ఆర్కే శ్రీనివాస్, గోదాల సాయిరాం, వైద్య సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు, ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలి

భారీ వర్షాల నేపథ్యంలో కూలిన ఇండ్లలో ఉండరాదు
మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి



నవ తెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ జిల్లాలో భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో పాత ఇండ్లలో ప్రజలు ఉండవద్దని, సురక్షిత ప్రాంతలకు వెళ్లాలని, అప్రమత్తంగా ఉండాలని మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి సూచించారు. శుక్రవారం మెదక్ పట్టణంలో సుడిగాలి పర్యటన చేసి నూతనంగా నిర్మిస్తున్న కలెక్టరేట్ భవన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూలిన ఇండ్ల వద్ద తక్షణ చర్యలు చేపడుతూ ఇండ్లు నిర్మించుకోవడానికి మూడు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో చెరువులు కట్టలు తెగే అవకాశం ఉన్నందున ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని వారికి సూచించారు. మెదక్ జిల్లాలో వర్షాలు పడి అక్కడక్కడా ఇబ్బందికర పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎప్పటికప్పుడు అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షించి పర్యవేక్షణ చేస్తు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. మెదక్ నియోజకవర్గంలో ఎక్కడ ఏ సమస్య ఉన్నా తక్షణమే స్పందిస్తూ పాలకవర్గం, ప్రజాప్రతినిధులు తిరుగుతూ సహాయక చర్యలు చేపడుతున్నారని తెలిపారు. మెదక్ పట్టణంలో ఎంఎన్ కెనాల్ పొంగిపొర్లడం వలన పట్టణంలో కొన్ని కాలనీల్లో నీళ్లు వచ్చాయని అగ్నిమాపక సిబ్బంది సహాయ సహకారాలు తీసుకుని రోడ్డు పైకి నీళ్లు రాకుండా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. అవసరం ఉన్న చోట రోడ్ల మరమ్మతులు, డ్రైన్స్ నిర్మించాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ అంజ గౌడ్, హవేళిఘనపూర్ మండలం పార్టీ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు రాగి అశోక్, శ్రీధర్ యాదవ్, సాయిరాం, పడాల సతీష్, గంజి నవీన్ తదితరులు ఉన్నారు.

అత్యవసర సేవలకు పోలీసు సిబ్బంది సిద్దంగా ఉండాలి

సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలి
వాహనదారులు హెల్మెట్ ధరించాలి
పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

నవతెలంగాణ-హవేలిఘనపూర్

భారీ వర్షాల కారణంగా అత్యవసర సేవలకు జిల్లా పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉండాలని, గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రతి ఒక్కరు సహకరించాలని మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని అన్నారు. శుక్రవారం హవేలి ఘనాపూర్ మండల పరిధిలోని వాడి గ్రామ పరిధి దూప్ సింగ్ తాండ వద్ద గల నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పరిసరాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని మాట్లాడుతూ జిల్లా సిబ్బంది అప్రమత్తంగా ఉన్నామని 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటామని, జిల్లాలో నిర్విరామంగా కురుస్తున్న ముసురు వానలకు ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో ముసురు వానలు కురుస్తున్నందు వల్ల మట్టి ఇండ్లలో, పురాతన ఇళ్లలో ఉన్న ప్రజల సమాచారం తెలుసుకుని ఎవరైనా ప్రమాదంలో ఉంటే సంబంధిత అధికారుల సమన్వయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. వర్షాలు పడుతున్నప్పుడు కరెంటు ట్రాన్స్‌ఫార్మర్, స్తంభాలను ముట్టుకోకుండా వాటికి చిన్న పిల్లలను దూరంగా ఉంచాలని అలాగే పాడుపడ్డ ఇండ్లలో ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఏ విధమైన సేవలు అందించడానికైనా జిల్లా సిబ్బంది సిద్ధంగా ఉండాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. భారీ వర్షాలు పడే అవకాశం ఉండే సమయాల్లో ముంపు ప్రాంతాల్లో ఉండే ప్రజలు పూరిల్లు, గుడిసెలు, పాత ఇల్లు, మట్టి ఇల్లు, పురాతన కట్టడాలు, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండే వారు అప్రమత్తంగా ఉండాలన్నారు. సిబ్బందిని ఉద్దేశించి తమ తమ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో డ్యామ్‌లు, చెరువులు, కుంటలు, అలుగులు పారే ప్రదేశాలను గుర్తించి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అక్కడి ప్రాంత ప్రజలకు వరద ప్రమాదాలపై అవగాహన కల్పించాలన్నారు. వర్షాల కారణంగా విద్యుత్ స్తంబాలకు ఎర్తింగ్ ద్వారా విధ్యుత్ సరఫరా అయ్యి కరెంట్ షాక్ తగిలే అవకాశం వున్నందున జిల్లా ప్రజలు పిల్లలు ఎవరు కూడా విద్యుత్ స్తంబాలను కానీ, విద్యుత్ పరికరాలను ముట్టుకోకుండా జాగ్రత్తగా వుండాలన్నారు. వ్యవసాయ పనుల నిమిత్తం పంట పొలాలకు వెళ్ళే రైతులు బోర్ మోటారు వేసే సమయాల్లో జాగ్రత్తగా ఉండాలన్నారు. విపత్కర పరిస్థితులు ఎదురైతే వెంటనే డయల్ 100 కానీ, పోలీస్ స్టేషన్‌కి కానీ, పోలీస్ కంట్రోల్ రూమ్ 08452-223533, 871265888 కి సమాచారం ఇవ్వాలన్నారు.



పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

హవేలీ ఘనపూర్ పోలీస్ స్టేషన్‌ను మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్లో ప్రతి సంవత్సరం నిర్వహించే తనిఖీలో భాగంగానే తనిఖీ చేయడం మండలంలో క్రైమ్ రేటు ఎక్కువగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రమాదాల నుంచి తప్పించుకోవచ్చని ఎస్పీ రోహిణి ప్రియదర్శిని తెలిపారు. మండలంలో చాలా గ్రామాలలో సీసీ కెమెరాలు లేవని ప్రజల సహకారంతో గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే బాగుంటుందని ఆమె సూచించారు. మెదక్ ఎస్పీ వెంట మెదక్ డిఎస్పి సైదులు, హవేలి ఘనపూర్ ఎస్ఐ శేఖర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థకు చేరిన 32 ఇండ్ల యజమానులకు నోటీసులు



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మున్సిపాలిటీలో శిథిలావస్థకు చేరిన 32 ఇండ్ల యజమానులకు నోటీసులు జారీ చేయడం జరిగిందని నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ తెలిపారు. గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా శుక్రవారం పట్టణంలోని ఆయా వార్డుల కౌన్సిలర్లతో, మున్సిపల్ సిబ్బందితో కలిసి ఆయన ఆయా వార్డులను సందర్శించారు. ప్రమాదకరంగా 32 భవనాలు శిథిలావస్థకు చేరినందున వాటి వల్ల చుట్టుపక్కల ప్రజలకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్వచ్చందంగా తొలగించాలని యజమానులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందన్నారు. విగ్నేశ్వర కాలనీ వద్ద కుంటలో నుంచి జెసిబి సహాయంతో తుంగని తొలగించి కాలువ ద్వారా వర్షపు నీటిని మళ్ళించడం జరిగిందన్నారు. ఇక మూడు నాలుగు రోజులు భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ చెబుతున్నందున జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజలు అత్యవసర పనులు ఉంటే మాత్రమే బయటకు రావాలన్నారు. చిన్నపిల్లలను రోడ్లపైకి గాని, మురికి కాల్వల వద్దకు వెళ్లకుండా విద్యుత్ స్తంభాలకు, విద్యుత్ వైర్లకు దూరంగా ఉంచాలన్నారు. ప్రజలు శిథిలావస్థలో ఉన్న కూలడానికి సిద్ధంగా ఉన్న భవనాలలో ఉండరాదని వెంటనే ఖాళీ చేసి సురక్షిత ప్రాంతానికి వెళ్లాలని ఆయన సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో రెండు అత్యవసర బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అత్యవసర సమయంలో ప్రజలు 9963590303 ఫోన్ నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రామచందర్, ఆంజనేయులు గౌడ్ మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

దళిత బంధు ప్రతి ఒక్కరికి ఇవ్వాలి

బీఆర్ఎస్ వారికి మాత్రమే కేటాయించడం అన్యాయం
కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్



నవతెలంగాణ-నార్సింగి

రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులకు మాత్రమే కేటాయించడం అన్యాయమని జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్ అన్నారు. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి, సర్వే చేసి అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి రెండో విడత దళిత బంధు పథకం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తమ పార్టీ నాయకులకు పథకాన్ని కేటాయించుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. దళిత బంధు పథకంతో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు లబ్ది చేయాలనుకుంటే ఆ పార్టీ ఫండ్ నుంచి ఇచ్చుకోవాలని, దళిత బంధు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేటాయించిన పథకం కాబట్టి ప్రతి ఒక్క దళిత కుటుంబానికి ఇవ్వాల్సిందేనన్నారు. మెదక్ నియోజకవర్గంలో చాలా గ్రామాల్లో మీరు కాంగ్రెస్ పార్టీ వారు కాబట్టి మీకు ఇవ్వమని ఖరాఖండిగా చెప్పడం దురదృష్టకరమన్నారు. దళితులను పార్టీలుగా విభజించి తమకు నచ్చిన వారికి కేటాయించు కోవడం సరి కాదని, సర్వే చేసి అర్హులైన దళితులకు మాత్రమే దళిత బంధు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో మెదక్ జిల్లాలోని అన్ని గ్రామాలకు చెందిన దళిత సోదరులతో కలిసి జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

అదనపు కలెక్టర్‌గా వెంకటేశ్వర్లు బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-మెదక్

మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా జి.వెంకటేశ్వర్లు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ కార్యాలయములోని తన చాంబర్‌కు చేరుకుని బదిలీపై వెళ్లిన రమేష్ నుంచి ఛార్జి తీసుకున్నారు. అంతకుముందు కలెక్టర్ రాజర్షిషాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు అదనపు కలెక్టర్‌కు స్వాగతం పలికారు.

అదనపు కలెక్టర్‌ను కలిసిన టీఎన్జీవోలు

నూతన అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లును టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగులు బదిలీపై వెళ్లిన అదనపు పాలన అధికారి రమేష్‌తో కలిసి మర్యాదపూర్వకంగా పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ జిల్లా ఉద్యోగులు ఇదివరకులాగే ప్రభుత్వ సుపరిపాలనలో ఉన్నతాధికారులకు సహకరిస్తూ మెదక్ జిల్లా అభివృద్ధిలో భాగస్వాములమవుతామని తెలిపారు. ఆయన వెంట జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు యండి ఇక్బాల్ పాషా, ఎండి ఫజులుద్దీన్, పంచాయతీ సెక్రెటరీల ఫోరం జిల్లా అధ్యక్షులు జంగం నగేష్ ఉన్నారు.

లక్ష రూపాయల ఆర్థిక సాయం అభినందనీయం



నవతెలంగాణ-నార్సింగి : తెలంగాణ రాష్ట్ర పేద మైనారిటీలకు సీఎం కేసీఆర్ లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తా ననడం అభినందనీయమని మండల బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ తెలిపారు. ఇప్పటి వరకు అన్ని రాజకీయ పార్టీలు మైనారిటీలకు ఓటు బ్యాంకుగా మాత్రమే చూసాయని, ఎలాంటి మేలు చేయలేదని అన్నారు. షాదీ ముబారక్‌తో ఆడ పిల్లల పెళ్లి భారాన్ని పంచుకుంటున్నారని, ఇమామ్, మోజ్జిన్ లకు గౌరవ వేతనం ఇస్తూ సమాజంలో వారికి గౌరవాన్ని ఇస్తున్నారన్నారు. రంజాన్ మాసంలో కేసీఆర్ తోఫానిస్తు పేదవారు సైతం పండగను ఘనంగా చేసుకునేందుకు సహాయం అందిస్తున్నారని కొనియాడారు. ఇప్పుడు పేద మైనారిటీలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అంద జేయనుండడం చాలా సంతోషకరమన్నారు. అందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ముత్తిరెడ్డిని విమర్శించే స్థాయి మండల శ్రీరాములుకు లేదు



నవతెలంగాణ-మద్దూరు

తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు నుంచి జనగామ నియోజకవర్గ ప్రజలకు నిరంతరం సేవ చేస్తూ సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిని విమర్శించే స్థాయి మండల శ్రీరాములకు లేదని మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా దూల్మిట్ట మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మంద యాదగిరి,వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, మద్దూరు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్‌లతో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికలు గుర్తొచ్చినప్పుడే మండల శ్రీరాములు ఎడగారి కొంగలాగా ఆరు నెలల ముందు నియోజకవర్గంలో వచ్చి ప్రజలను మోసం చేస్తారని వారు తెలిపారు.ఎన్నికలు వచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులకు అమ్ముడు పోయే వ్యక్తి అని వారన్నారు. మండల శ్రీరాములు చరిత్ర ఈ నియోజకవర్గ ప్రజలకు తెలుసునని తెలుగుదేశం పార్టీలో ఉండి నక్సలైట్లను కొట్టించి తానే విడిపించినట్లు నాటకాలు ఆడే వారన్నారు. మండల శ్రీరాములు ఈ ప్రాంత ప్రజలకు ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి ఎంతో మందిని మోసం చేశాడని అలాంటి వ్యక్తిని తన కులం వారే చీ కొడుతున్నారన్నారు. .ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కబ్జా చేసిండని మండల శ్రీరాములు నిరూపించాలని లేకుంటే బడత పూజ తప్పదని హెచ్చరించారు.ఎన్నికలు వస్తేనే జనగామ నియోజకవర్గ ప్రజలు గుర్తుకు వస్తారా అని వారన్నారు.బీ ఆర్ ఎస్ పార్టీ సభ్యత్వం లేని మండల శ్రీరాములు బిఆర్ఎస్ కండువా కప్పుకునే అర్హత లేదని అతన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేబర్తి పిఎసిఎస్ చైర్మన్ నాగిల్ల తిరుపతిరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు చొపరి వరలక్ష్మి సాగర్, సర్పంచ్ లు దుబ్బుడు దీపికా వేణుగోపాల్ రెడ్డి,దోమ బాలమణి బాలకృష్ణ , సుందరగిరి స్రవంతి పరశురాములు గౌడ్, తాళ్లపల్లి రాజమ్మ, జాటోత్ రేణుక కాల్ రాం, మాజీ జెడ్పిటిసి నాచగోని పద్మ వెంకట్ గౌడ్,టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు బర్మా రాజ మల్లయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు స్వర్గం లక్ష్మయ్య,నాయకులు తాళ్లపల్లి బిక్షపతి గౌడ్,మంద సుమన్,కృష్ణ,బడుగు సాయిలు, పాల్గొన్నారు.

ఆగని ముసురు అలుగు పోస్తున్న హల్ది ప్రాజెక్టు



కూలుతున్న పెంకటిల్లు
పనులకు ఆటంకం కలిగిస్తున్న వర్షం

నవతెలంగాణ-వెల్దుర్తి

నాలుగు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానకు హల్ది ప్రాజెక్టు అలుగు పోస్తుంది. హల్ది వాగుపై నిర్మించిన చెక్ డ్యాములు అన్ని నిండి అలుగు పోస్తున్నాయి. మండల కేంద్రంలోని దేవతల చెరువు తోపాటు ఇతర చెరువులు, కుంటలు నిండుకుండను తలపిస్తున్నాయి. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ముసురు ఆగకపోవడంతో పనులకు ఆటంకం కలిగిస్తున్నాయని రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వరి నాట్లు వేసుకుందామంటే వర్షపు నీళ్ళు భారీగా వచ్చి చేరడంతో నాట్లు వేసుకోవడానికి ఇబ్బందిగా ముసురు పడుతుందన్నారు. ఇప్పటికైనా వర్షం తగ్గుముఖం పడితే వరి నాట్లు ముమ్మరంగా కొనసాగుతాయని రైతులు అంటున్నారు. పాత పెంకుటిండ్లు పాక్షికంగా కూలిపోయాయి. మరికొన్ని రోజులు ఇలాగే కొనసాగితే మొత్తం కూలే అవకాశాలు ఉంటాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మండలంలో కూలిన 19 ఇండ్లు



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తూప్రాన్ మనోహరాబాద్ మండలాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కురుస్తున్న వర్షాలతో తూప్రాన్ మండలంలోని కిస్టాపూర్ హల్ది వాగుపై గల డ్యాం పొంగిపొర్లుతున్నది. డ్యాం పొంగిపొర్లుతుండడంతో రోడ్డుపై నుంచి నీరు ప్రవహిస్తుండడంతో కిష్టాపూర్ గ్రామానికి తూప్రాన్‌కు రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే తూప్రాన్ మండలంలో కురుస్తున్న వర్షాలకు 19 ఇండ్లు కూలిపోయినట్టు తూప్రాన్ తహసీల్దార్ జ్ఞాన జ్యోతి పేర్కొన్నారు. మండలంలోని అల్లాపూర్‌లో 4, నాగులపల్లిలో ఒకటి, ఇస్లాంపూర్‌లో ఒకటి, గుండ్రేడ్పల్లిలో రెండు, కిష్టాపూర్‌లో ఒకటి , పోతురాజు పల్లిలో రెండు, రావెల్లిలో నాలుగు, మల్కాపూర్‌లో మూడు, పడాలపల్లిలో ఒక ఇల్లు వర్షాలకు కూలినట్టు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ మేరకు తూప్రాన్ రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ నాగరాజు ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయని పురాతన ఇళ్లలో నివాసం ఉండకూడదని ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలంటూ సూచించారు.

త్వరలోనే లబ్ధిదారులకు పట్టాల పంపిణీ



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

ఇంటి స్థలాల ప్లాట్ల కేటాయింపు ప్రక్రియ అనంతరం జిల్లా కలెక్టర్ ఆదేశాలతో త్వరలోనే లబ్ధిదారులకు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్టు మనోహరాబాద్ తహసీల్దార్ బిక్షపతి తెలిపారు. శుక్రవారం గత 2005లో స్థలాన్ని కేటాయించినప్పటికీ లబ్ధిదారులకు పట్టాలను అందజేయలేదు. దాంతో రాష్ట్ర మంత్రులు కేటీఆర్, హరీష్ రావుల దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేయాలని ఆదేశించారు. దాంతో హెచ్ఎండిఏ ప్లాన్ ప్రకారం లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియను చేపట్టారు జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్ గౌడ్ దత్తత గ్రామం గౌతోజిగూడ లో ఇంటి స్థల పట్టా సర్టిఫికెట్లు ప్లాట్ నెంబరు లాటరీ పద్ధతిలో తహసీల్దార్ బిక్షపతి, సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్‌ల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు పంచమి రేణు కుమార్‌ల ఆధ్వర్యంలో తీసి నెంబర్ కేటాయించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ త్వరలో కలెక్టర్ ఆదేశాలతో లబ్ధిదారులకు పట్టా సర్టిఫికెట్లు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ నందిని, వార్డు సభ్యులు నాయకులు, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-మద్దూరు

కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పాలనలోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని వారు తెలిపారు.మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని వారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాగర్ గౌడ్, చెట్కూరి వెంకటేశ్వర్లు, మహేష్, రాజు, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ నాయకత్వాన్ని గజ్వేల్ ప్రజలు వదులుకోరు



- గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గం కేసీఆర్ అడ్డా అని, కేసిఆర్ నాయకత్వాన్ని వదులు కోవడానికి ప్రజలు సిద్ధంగా లేరని, కేసిఆర్‌కు తప్ప మరే పార్టీకి ఇక్కడ స్థానం లేదని, ఉండబోదని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గాన్ని తెలంగాణ అభివృద్ధి ముఖచిత్రంగా తీర్చిదిద్దిన కేసిఆర్ నాయకత్వాన్ని మాత్రమే గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారని, కేసిఆర్ రాకముందు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గజ్వేల్ నేడు అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవడం కేవలం కేసిఆర్ చలవేనన్నారు. తెలంగాణలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్, బీజేపీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలో అమలవడం లేదన్నారు. ప్రతిపక్ష పార్టీలు పగటి కలలు కనడం మాని ప్రజల మనసుల్లో ఉన్న సత్యాలను గుర్తించాలని, లేని పక్షంలో వారికి ప్రజా క్షేత్రంలో భంగపాటు తప్పదని హెచ్చరించారు.

నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలి



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలోని 20 వార్డుల్లో శుక్రవారం 'ఫ్రైడే డ్రైడే' అన్న కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి తెలిపారు. ప్రజలు తమ ఇళ్లతో పాటు చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. శుక్రవారం 'ఫ్రైడే డ్రైడే' అన్న కార్యక్రమంలో భాగంగా ధర్మాజీపేటలోని 7,8,9 వార్డుల్లో పర్యటించారు. అనంతరం వారు మాట్లాడారు. నీటి నిల్వలను తొలగించడంతో పాటు ఆ ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్, యాంటీ లార్వా స్ప్రే చేయించడం జరిగిందన్నారు. ప్రజలు తమ ఇళ్లలో ఉన్న పనికిరాని పాత సామాన్లు, ప్లాస్టిక్, టైర్లు వంటి వాటిల్లో నీటినిల్వలు ఉండకుండా జాగ్రత్త వహించాలన్నారు. వినియోగంలో లేని వస్తువుల్ని మున్సిపాలిటీకి చెందిన చెత్త సేకరణ వాహనానికి అందించాలన్నారు. 7,8 వార్డుల కౌన్సిలర్లు దివిటి కనకయ్య, దుబ్బాక బాలకృష్ణ గౌడ్, వార్డు ఆఫీసర్లు, ఆర్పీలు, ఆశాలు, పారిశుద్ధ్య కార్మికులు పలువురున్నారు.

మోకాళ్లపై నిలబడి జీపీ కార్మికుల నిరసన











నవతెలంగాణ-నంగునూరు

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మికులు శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా జేఏసీ నాయకురాలు దేవులపల్లి బాల్ నర్సవ్వ మాట్లాడుతూ 16 రోజుల నుండి సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రావడం లేదన్నారు. పారిశుద్ధ్య పనులు జరగక చెత్త, చెదారం, జంతువుల మలం,కుక్కలు చనిపోయిన శుభ్రం చేసే వారే లేక మలినాలతో గ్రామం కంపు వాసనతో ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. వేయి రూపాయలు పెంచామని ఇంకా ఏం పెంచుతామని ప్రభుత్వం కుంటి సాకుల తో దాటవేస్తూ న్యాయం చేయడం లేదన్నారు. గ్రామాలలో ప్రైవేట్ వ్యక్తులను పెట్టి పని చూపించిన వారు పూర్తిగా చేయటం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి జీపీ కార్మికుల న్యాయమైన కోర్కెలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దేవులపల్లి రాజమౌళి, మండల అధ్యక్షులు దేవులపల్లి మల్లయ్య, మండల కార్యదర్శి చిట్యాల కనకయ్య, కారోబార్ పిల్లి రవీందర్, బిల్లం బాలయ్య, కందికట్ల యాదవ్వ, నీల కలవ్వ, దేవవ్వ పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక

గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె 16వ రోజు కు చేరుకుంది శుక్ర వారం రోజున వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వర్షంలో చెవిలో పువ్వులు పెట్టుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలియచేశారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి సిఐటియు ఉమ్మడి మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య, మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులు జేఏసీ ఆధ్వర్యంలో 16 రోజుల నుండి సమ్మె నిర్వహిస్తూ వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. కనీస వేతనాలు,ఈఎస్ఐ, పీఎఫ్,గుర్తింపు కార్డులు, ప్రమాద బీమా ఇచ్చి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని,ప్రభుత్వ అధికారుల వేధింపులు వెంటనే అరికట్టాలని, డిమాండ్ చేశారు. అధికారులు తప్పుడు ప్రకటనలు మానుకొని కార్మికులకు సహకరించాలని కోరారు. సూర్యుకి అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఎవరూ ఆపలేరన్నారు. కార్మికులు చేస్తున్న పోరాటం కూడా అదే స్థాయిలో కొనసాగుతుందని కార్మికులంతా ఐక్యంగా ఉండి పోరాటాలలో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి మూడో జు కనకాచారి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తాటోజు రవీంద్ర చారి పాల్గొని మాట్లాడారు. సంఘం జిల్లా అధ్యక్షులు బర్మ కొమురయ్య, జాలిగామ ప్రభాకర్,జేఏసీ నాయకులు ర్యాగల లక్ష్మణ్,భోగి సాయికుమార్,కొమ్ము ఆంజనేయులు,కోడిపెల్లి చంద్రయ్య,కొమ్ము నర్సింలు, ఏలేశ్వరం రవి,పంజా శ్రీనివాస్,గోపాల్,చిలుముల భాగ్యలక్ష్మి,దున్న మల్లవ్వ, పసుల రజిత,పుష్ప,మల్ల మరి నర్సవ్వ,లక్ష్మి, నేరడి గ్రామపంచాయతీ కార్మికులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక

గత 16 రోజులుగా కొనసాగుతున్న సమ్మెకు అంబేద్కర్ సంక్షేమ సంఘం నాయకులు ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు బాకీ ప్రభాకర్, దుద్దెడ నాల్గవ వార్డు మెంబర్ అంబేద్కర్ సంక్షేమ సంఘం నాయకులు కొమ్ము స్వామి మద్దతు తెలిపారు. రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టబద్ధమైన కోరికలతో సమ్మె చేస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కనీస వేతనం పదకొండవ పీఆర్సి ప్రకారం రూ.19 వేలు ఇవ్వాలని, కార్మికులను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని ఉద్యోగుల మాదిరిగా అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.గుర్తింపు కార్డులు ఇచ్చి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని కోరారు. గ్రామపంచాయతీ కార్మికులలు చేస్తున్న పోరాటానికి ఎల్లవేళలా ముందుంటామన్నారు. వాళ్ళ ఉద్యమానికి ఉద్యమ నిధి కింద సంఘీభావంగా రూ. 5000 ఇచ్చే మానవతాన్ని చాటుకోవడం జరిగిందని వారికి గ్రామ పంచాయతీ కార్మికులు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దుద్దెడ అంబేద్కర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు పిల్లి అశ్వద్ధామ ప్రధాన కార్యదర్శి కాకి రాజశేఖర్ ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు బాకీ ప్రభాకర్, దుద్దెడ 4వ వార్డు మెంబర్ కొమ్ము స్వామి,సంఘ సభ్యులు కొమ్ము లక్ష్మణ్, అరుణ్, కర్ణాకర్,వెలికట్ట యువకులు సావిలి దత్తు ఆరుట్ల బాబు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ- గజ్వేల్

పంచాయతీ కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు కే వెంకటాచారి అన్నారు. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె కొనుసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలన్నారు. రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు యూనియన్ నాయకులు స్వామి, శ్రీనివాస్ సాయిలు, నాగరాజు ,నరసింహులు ,యాదగిరి సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం 16వ రోజు కొనసాగింది. కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మండల కేంద్రంలో కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శిభిరాన్ని డీఎస్పీ నాయకులు సందర్శించి మద్దతు తెలిపారు. గ్రామ పారిశుధ్యంతో పాటు గ్రామ పంచాయతీ నిర్వహణలో కీలకపాత్ర పంచాయతీ కార్మికులదేనని వారిపై ప్రభుత్వం నిర్లక్ష్య దోరణి అవలంభించడం అణచివేతకు గురిచేయడమేనని డీఎస్పీ మండలాధ్యక్షుడు లింగాల సురేశ్ అసహనం వ్యక్తం చేశారు.త్వరితగతిన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు.మండల డీఎస్పీ నాయకులు,అయా గ్రామాల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

వంటావార్పుతో నిరసన

16 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం, స్థానిక ప్రజాప్రతినిధుల స్థానికులతో చెత్త సేకరణ ట్రాక్టరును వినియోగించడాన్ని నిరసిస్తూ పంచాయతీ కార్మికులు మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయం వద్ద వంటావార్పు నిర్వహించారు. కార్యక్రమానికి సహరించిన కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు బోనగిరి రాజేందర్ కు కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.

వర్షాలకు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి



నవతెలంగాణ-మద్దూరు

గత ఐదు రోజులుగా కురుస్తున్న అధిక వర్షాల వల్ల రైతులు పత్తి, మొక్కజొన్న, వరి పంటలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని మద్దూరు ఏవో రామకృష్ణ కోరారు. ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో పత్తి పంటలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పత్తి పంటలో మొక్కల సాల మధ్య నీరు నిలవకుండా బయటకు తీసేలా చర్యలు తీసుకోవాలి అని ఆయన తెలిపారు.అధిక వర్షాల వలన ప్రతి మొక్కలు పసుపు రంగులోకి మారే అవకాశం ఉందని దీనిని అధిగమించడానికి మొక్క వయసును బట్టి పది గ్రాముల పొటాషియం నైట్రేట్ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలి అని ఆయన తెలిపారు. అధిక వర్షాల వలన కలుపు సమస్య కూడా ఎక్కువ ఉండడం వలన గట్టి జాతి కలుపు నివారణకు క్విజ్లాలోపాస్ 400 మిల్లీలీటర్లు లీటర్ నీటికి ఎకరానికి పిచికారి చేయాలన్నారు. ఏఈఓ రాకేష్, రైతులు పాల్గొన్నారు

ఆర్డీఓను కలిసిన ములుగు మండల యాదవ్ సంఘం అధ్యక్షుడు ఐలేష్ యాదవ్



నవతెలంగాణ-ములుగు

బదిలీపై వచ్చిన గజ్వెల్ ఆర్డిఓ బన్సీలాలను ములుగు మండల యాదవ సంఘం అధ్యక్షుడు ఐలేష్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి కండువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆయనను కోరినట్లు ఐలేష్ యాదవ్ తెలిపారు ఆయనతోపాటు కిరణ్ యాదవ్ పాల్గొన్నారు

గజ్వేల్ మీసేవ నూతన కార్యవర్గం



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ మీసేవ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గజ్వేల్ మీసేవ గౌరవ అధ్యక్షులుగా దామోదర్‌రెడ్డి, అధ్యక్షులుగా బిక్షపతి, ఉపాధ్యక్షుడిగా ఇసాక్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, కార్యదర్శిగా శివ, కోశాధికారిగా నాగరాజు, సలహాదారులుగా సంపత్, సభ్యులుగా సంపత్, నవీన్, దీపారాణి, ప్రభాకర్, అప్సర్ తదితరులు ఎన్నికయ్యారు. అనంతరం గజ్వేల్ ఆర్డీవో బన్సీలాలను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

దుబ్బాకలో బలగం మూవీ టీం సందడి



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాకలో బలగం మూవీ టీం సందడి చేసింది. బలగం డైరెక్టర్ వేణు ఎల్దండి, నటులు బాలు కాయితి, రచయితలు రమేశ్ ఎలిగేటి, నాగరాజు శుక్రవారం మండల పరిధిలోని చీకోడ్ సమర్థసాయి ఆశ్రమానికి వచ్చారు. దుబ్బాక పట్టణ కేంద్రంలోని వివేకానంద పిల్లల దవాఖానను సందర్శించారు. ఆసుపత్రి వైద్యులు డా.వంశీకృష్ణారెడ్డి, దిలీప్ కుమార్ కలిసి బలగం మూవీ టీంను శాలువాలతో ఘనంగా సన్మానించారు. బిఆర్ఎస్ నాయకులు గన్నె భూమిరెడ్డి,పులిగారి ఎల్లం,ఆసుపత్రి ఇంచార్జ్ షఫీ,సిబ్బంది ఉన్నారు.

పొలాల్లో వర్షం నీరు వెళ్లేందుకు కాల్వలు తీసుకోండి

- జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్



నవతెలంగాణ- గజ్వేల్

వరి, మొక్కజొన్న, ప్రత్తి చేలల్లో మొక్కల సాళ్ల మధ్య నీరు నిలవకుండా.. బయటకు పోయేలా కాల్వలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ రైతులకు సూచించారు. శుక్రవారం మధ్యాహ్నం వ్యవసాయ అధికారి నాగరాజుతో కలిసి గజ్వేల్ మండలం రిమ్మనగూడ, బయ్యారం గ్రామాల్లో రైతుల పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక వర్షాల వలన పత్తి మొక్కలు మొదట పసుపు రంగులోనికి మారి తరువాత ఎర్రబడే అవకాశం ఉందన్నారు. దీని అధిగమించడానికి మొక్క వయసును బట్టి 10 గ్రాముల పొటాషియం నైట్రేట్ లేదా 19.19.19 లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. అదేవిధంగా పంట ఎదుగుదలను పెంచడానికి వర్షాలు తగ్గిన వెంటనే 25 కిలోల యూరియా 10 కిలోల పొటాష్ ఎరువులను మొక్కకు ఐదు సెంటీమీటర్ల దూరంలో వేసుకోవాలన్నారు. అధిక తేమ వల్ల పత్తి మొక్కలకు వేరుకుళ్ళు తెగులు సోకడానికి అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. దీని నివారణకు 3 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ లేదా ఒక గ్రామం కార్బండజిమ్ లీటర్ నీటికి కలిపి ఆ ద్రావణాన్ని తెగులు సోకిన మొక్కల పాదుల చుట్టూ నేలపై వారం వ్యవధిలో రెండు సార్లు పొయ్యాలన్నారు. ఈ సమయంలో మొక్క జొన్న లో అధిక తేమ వలన భాస్వరం లోపం ఏర్పడి మొక్కలన్ని ఊదారంగులోకి మారే అవకాశం ఉంటుందన్నారు. వర్షాలు నిలిచిన తర్వాత పొటాషియం నైట్రేట్ లేదా 19-19-19, 10 గ్రా. లీటరు నీటికి కలిపి మొక్కలపై పిచికారి చేయాలన్నారు. వర్షాలు పూర్తిగా ఆగిన తర్వాత అదనపు మోతాదుగా ఎకరాకు 20-25 కిలోల యూరియా, 15 నుండి 20 కిలోల మూరేట ఆఫ్ పొటాష్ ను అందజేయాలన్నారు. కత్తెర పురుగు సమస్య ఎక్కువగా ఉంటే క్లోరంట్రానిలిప్రోల్ 0.4 మి.లీ లేదా స్పైనటోరం 0.5 మి.లీ లీటరు నీటికి కలిపి ఆకుల సుడులు తడిచేలా పిచికారి చేయాలన్నారు. వర్షాలకు వరి నాటు వేసిన పొలాలు పూర్తిగా దెబ్బతిన్నట్లయితే ఆ పొలాలను దమ్ము చేసి మళ్లీ స్వల్పకాలిక రకాలను ఎంచుకొని నేరుగా విత్తుకోవాలన్నారు. చల్లటి వాతావరణం లో అగ్గి తెగులు సోకే అవకాశం ఉంది దీని నివారణకు ట్రైసైక్లోజోల్ ం మానుకోజెబ్ 2.5 గ్రాములు లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలి అని ఆయన సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు నర్సింలు, మాధవి, రైతులు పాల్గొన్నారు.

పాత పింఛన్ విధానం కావాలి



నవతెలంగాణ-సిద్దిపేట

కొత్త పింఛన్ విధానం రద్దు, పాత పింఛన్ విధానం సాధన అనే లక్ష్యంతో జాయింట్ ఫోరం ఫర్ రెస్టోరేషన్ ఆఫ్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ జాతీయ స్థాయిలో ఐక్య వేదిక ఏర్పడిందని యూఎస్ పిసి రాష్ట్ర సీనియర్ నాయకులు జి.తిరుపతిరెడ్డి, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి అన్నారు. జాయింట్ ఫోరం ఫర్ రెస్టోరేషన్ ఆఫ్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ఆధ్వర్యంలో జులై 23న హైదరాబాద్‌లో జరిగే కన్వెన్షన్‌కు సంబంధించిన పోస్టర్, కరపత్రాలను శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2004 జనవరి1 తర్వాత నియామకమైన ఉద్యోగులందరికీ కొత్త పెన్షన్ విధానం రద్దు చేసి, పాత పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. ఉద్యోగులందరికీ గతంలో మాదిరిగా జీపీఎఫ్ సదుపాయాన్ని పునరుద్ధరించాలన్నారు. వారి దగ్గర నుండి వసూలు చేసిన సొమ్మును వడ్డీతో సహా కలిపి వారి ఖాతాల్లో జమ చేయాలన్నారు. ఈ డిమాండ్ల సాధనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఐక్యత సాధన కొరకు పోరాటం ఉధృతం చేసే దిశగా తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఐక్య సదస్సు 23న సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగంపల్లిలో జరుగనున్నదనీ తెలిపారు. ఈ సదస్సుకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు విజేందర్ రెడ్డి, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రాజిరెడ్డి, నాయకులు ఆర్ పద్మయ్య, సమ్మయ్య, దేవరాజు, చంద్రశేఖర్, జనార్ధన్ రెడ్డి, నర్సింహారెడ్డి, మల్లయ్య, శివాజీ, కృష్ణ, కనకరాజు, యాదగిరి, నరేష్, సుధాకర్ రెడ్డి, గిరి, శివరాజం, నిరంజన్ పాల్గొన్నారు.

పంట చేలల్లో నీటి నిల్వలు లేకుండా చూడాలి



నవతెలంగాణ-తొగుట

పత్తి, మొక్కజొన్న పంటలో అధికంగా నిల్వ ఉన్న నీరు బయటకు పోయేలా చిన్న కాల్వలు ఏర్పాటు చేయాలని వ్యవసాయ అధికారి మోహన్ అన్నారు. శుక్రవారం కానుగల్ గ్రామంలో పత్తి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదిక వర్షాల నేపద్యంలో రైతు సోదరులకు పంట కాపాడుకోవాలని సూచించారు. ముఖ్యంగా పత్తి, మొక్కజొన్న పంటలో అధికంగా నిల్వ ఉన్న నీరు బయటకు పోయేలా చిన్న కాల్వలు ఏర్పాటు చేయాలన్నారు. పత్తి పంటలో వేరు ప్రాంతంలో నల్లగా మారినచో 3 గ్రా. కాపర్ ఆక్సీ క్లోరైడ్ అనే మందు వేరు మొదలల్లో పడే విదంగా పిచికారీ చేయాలన్నారు. పంట కు అధిక బలం చేకూరడానికి ఎకరాకు 25 కేజీ యూరియా,15 కేజీ పోటాష్, లేదా 19:19:19 అనే ఫర్టిలైజర్ 1 లీ నీటికి 10 గ్రా. పిచికారీ చేయాలన్నారు.వరి పంటలో మొగిపురు గు ఉదృతి అరికట్ట డానికి ఎకరం నారుమడిలో 1 కేజీ కార్బోపురన్ గులికలు, ప్రధాన పోలంలో అయితే ఎకరాకు 10 కేజీలు వాడాలన్నారు. ఈ కార్య క్రంలో వ్యవసాయ విస్తరణ అధికారి రాజేష్, గ్రామ రైతు బందు సమితి అధ్యక్షుడు కాముని లక్ష్మీ నారాయణ, రైతులు నాయిని నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ హెచ్ఐఆర్ బస్సు డ్రైవర్ల జీతాలు పెంచాలి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాల్ స్వామి, జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

ఆర్టీసీ అద్దె బస్సుడ్రైవర్లకి జీతాలు పెంచాలని, లేకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాములు గోపాలస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్‌లు హెచ్చరించారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఉదయం నాలుగున్నర గంటల నుంచి ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్లు సమ్మె చేపట్టారని సీఐటీయూ అనుబంధ హయ్యర్ బస్సు డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తున్నారని, అద్దె బస్సు ఓనర్స్ వెంటనే స్పందించి వేతనాలు పెంచాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, రెండు జతల బట్టలు ప్రతి సంవత్సరం ఇవ్వాలని, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, 20 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా కాముని గోపాలస్వామి, చొప్పరి రవి కుమార్‌లు కోరారు. వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమ్మె కార్యక్రమంలో అధ్యక్షులు పి. శ్రీనివాస్, ఏ న్.శ్రీనివాస్, ఖలీల్, లింగం తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ గ్రామానికి చెందిన గుర్రాల బాలనర్సయ్య (48) అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మొర్సు శ్రీనివాస్ రెడ్డిలు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. వారితోపాటు బీఆర్ఎస్ నాయకులు పుట్ట రవి, పుట్ట ఆంజనేయులు, పుట్ట రమేష్, స్వామి, సాయిలు, శ్రీకాంత్ తదితరులున్నారు.

పారదర్శకంగా ఓటర్ నమోదు ప్రక్రియ చేపట్టాలి



నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలోని అయా గ్రామాల్లో పారదర్శకంగా ఓటర్ నమోదు ప్రక్రియ చేపట్టాలని తహసీల్దార్ విజయ ప్రకాశ్‌రావు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఓటర్ నమోదు ప్రక్రియపై బీఎల్ఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రాబోవు ఎన్నికల దృష్ట్యా అక్టోబర్ 1,2023 నాటికి 18 ఎండ్లు నిండి అర్హులైన వారందరిని ఓటర్ గా నమోదు చేయాలని బీఎల్ఓలకు సూచించారు. మండలంలోని అయా గ్రామాల్లో అంగన్వాడీ ఉపాధ్యాయులు, వీఎల్ఓలను బూత్ లేవల్ అధికారులుగా నియమించామన్నారు.అనంతరం మానకొండూర్ నియోజకవర్గ రీసోర్స్ పర్సన్స్ కే.ఎల్.అనంతచార్య,జీ.మనోహర్ రెడ్డి హజరై బీఎల్ఓ అఫ్ వినియోగంపై శిక్షణ అందించారు.నాయిబ్ తహసిల్దార్ పార్థసారథి,ఆర్ఐ రాజయ్య,సీనియర్ అసిస్టెంట్ సుజాత,అయా గ్రామాల బీఎల్ఓలు హజరయ్యారు.

కొనసాగుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె







నవతెలంగాణ-తొగుట

గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెపై సీఎం కేసీ ఆర్, ఆర్థిక మంత్రి స్పందించాలని మండల అధ్య క్షుడు మస్కురి శంకర్ అన్నారు. శుక్రవారం నాటికి గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె 16వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ గ్రామాన్ని మురికి కాలువలు శుభ్రం చేస్తూ, వీది దీపాలు, తాగునీరు అన్ని పనులు చేస్తున్నామన్నారు. గత నాలుగు రోజుల నుంచి వర్షాలు కురుస్తున్నా సమ్మెను కొనసాగిస్తున్నామన్నారు. ప్రతి రోజు గ్రామాలను శుభ్రం చేస్తున్నామన్నారు. తమ సమస్యల పట్ల స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు పిట్ల రాములు, నర్సింలు, నారాయణ, నాగరాజు, రాజయ్య, బాలయ్య యేసు, కనకవ్వ, తార పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె వల్ల గ్రామంలో చెత్త పెరుకుపోయిందని పిఏసీఎస్ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని గుడికందుల గ్రామంలో గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా గల్లీలలో తిరుగుతూ చెత్తను సేకరించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ కార్మికుల సమ్మె వల్ల గ్రామంలో చెత్త పేరుకుపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్మికుల సమ్మె వల్ల ప్రజాలకు అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఆయన వెంట గ్రామ యువకులు ఉన్నారు.

ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తే నియోజకవర్గంలో తిరగనీయం

- ఎంపీపీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు



నవతెలంగాణ-చేర్యాల:

జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిపై బీఆర్ఎస్ నాయకులు, ఆప్కో మాజీ చైర్మన్ మండల శ్రీరాములు చేసిన ఆరోపణలను ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అనంతుల మల్లేశంలు తీవ్రంగా ఖండించారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నాటి నుంచి సీఎం కేసీఆర్ వెన్నంటి ఉండి ఉద్యమంలో పాల్గొన్న ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిపై మండల శ్రీరాములు ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యేపై అనవసర ఆరోపణలు చేస్తే జనగామ నియోజకవర్గంలో తిరగనీయమని హెచ్చరించారు. ఎన్నికలు దగ్గరకు రాగానే జనగామ నియోజకవర్గ ప్రజలు, అభివృద్ధి గుర్తుకు వచ్చాయా అని ప్రశ్నించారు. సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పెడతల ఎల్లారెడ్డి, వైస్ ఎంపీపీ తాండ్ర నవీన్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బాలరాజు, మండల కో ఆప్షన్ నాజర్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కోతి దాసు, యూత్ అధ్యక్షుడు ఆకుల రాజేష్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు రాజశేఖర్, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ గిరిధర్, పీఏసీఎస్ డైరెక్టర్ కమలాకర్, నాయకులు లక్ష్మీ నరసయ్య , భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ వేద రజీనికి అభినందనలు



నవతెలంగాణ-మర్కుక్

రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ వేద రజనీ సాయిచంద్ ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా శుక్రవారం కొండపాక వైస్ ఎంపీపీ దేవి రవీందర్, బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్తకు అండగా నిలబడ్డారన్నారు. వేద సాయిచంద్ ఉద్యమంలో తన పాటలతో ఉద్యమాన్ని ఉవ్వెత్తున సాగే విధంగా పాడుతూ పార్టీలో జరిగే ప్రతీ కార్యక్రమంలో ముందుండి కార్యక్రమాన్ని నడిపించే నాయకుడిగా మంచి పేరు తెచ్చుకున్నాడని గుర్తు చేశారు. సాయిచంద్ మరణం పార్టీకి, రాష్ట్రానికి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, కొడకండ్ల ఎంపీటీసీ అశోక్, బీఆర్ఎస్ యూత్ వింగ్ నాయకులు సంతోష్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

- మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలోని నేతాజీ నగర్‌లో మొక్కలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ మొక్కలను నాటడమే కాదు వాటి సంరక్షణ చేయాలని సూచించారు. రోడ్డుపై ఉన్న మొక్కలను మేకలు, పశువులు తినకుండా కాపాడాలని వార్డు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ అనిత రెడ్డి, వార్డు కౌన్సిలర్ నళిని దేవి, కో ఆప్షన్ మెంబర్స్ శంకర్ రెడ్డి, డాక్టర్ రవి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రవికుమార్, వార్డ్ ఆర్‌పి సుమలత, జవాన్ సారయ్య ప్రజలు పాల్గొన్నారు.

మణిపూర్‌లో జరిగే అరాచకాలకు ప్రధాని, హోంమంత్రి బాధ్యత వహించాలి

● యువజన కాంగ్రెస్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్



నవతెలంగాణ- గజ్వేల్
బీజేపీ పాలిత రాష్ట్రమైన మణిపూర్‌లో గిరిజన, బడుగు బలహీన వర్గాల మహిళలపై జరుగుతున్న అరాచకాలు ప్రత్యక్షంగా పరోక్షంగా బీజేపీ మద్దతు ఉండటం చాలా స్పష్టంగా అర్థమవుతుందని యువజన కాంగ్రెస్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్ ఆరోపించారు. గణేష్, సమీర్, మీర్జా జమీల్ బెగ్, కొడకొండ్ల బాలు, స్వామి, పొట్ల సతీష్‌తో కలిసి శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మణిపూర్‌లో శాంతి నెలకొల్పాల్సిన్న ప్రధాని, కేంద్ర హోం మంత్రి పట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే పూర్తి బాధ్యత వహిస్తూ తమ పదవులను రాజీనామా చేసి మణిపూర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. లేనిపక్షంలో దేశ ప్రజలు మీ మీద తిరుగుబాటు చేస్తారని హెచ్చరించారు.. బీజేపీ పాలనలో దళిత, గిరిజన బడుగు బలహీన వర్గాలతో పాటు మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఇప్పుడు సమయం ఆసన్నమైందన్నారు. మణిపూర్ ఉత్తర్ ప్రదేశ్, మధ్యప్రదేశ్‌లోని అరాచకాలు దేశ వ్యాప్తంగా వ్యాపించక ముందే సమస్యను పరిష్కరించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీని భూస్థాపితం చేయటానికి దేశ ప్రజలు కంకణబద్ధులై వుండాలని పిలుపు ఇచ్చారు.

ధర్మాజీపేటలో డ్రైడే



నవతెలంగాణ-దుబ్బాక
మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట 9వ వార్డులో చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డితో కలిసి 'ఫ్రైడే డ్రై డే' కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వార్డు కౌన్సిలర్ బత్తుల స్వామి తెలిపారు. అందులో భాగంగా వార్డులో తిరుగుతూ నీటి నిల్వలు ఉన్నచోట ఆయిల్ బాల్‌లను వేయడం, మినీ వాటర్ ట్యాంకులు, మురికి కాలువల్లో బ్లీచింగ్, దోమల మందు 'యాంటీ లార్వా (స్ప్రే)' చేయడం జరిగిందన్నారు. ఏఎన్ఎం, మెప్మా ఆర్పీలు, ఆశాలు, పారిశుద్ధ్య కార్మికులు ఉన్నారు.

పురపాలికలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు



నవతెలంగాణ-సిద్దిపేట
వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పట్టణ ప్రజల కొరకై సిద్దిపేట మున్సిపల్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని కమిషనర్ సంపత్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ 24 గంటల పాటు సేవలు అందించేలా కంట్రోల్ రూమ్‌ని ఏర్పాటు చేశామని, మున్సిపల్ పరమైన సమస్యలు, మురికి కాలువలు నీరు నిలిచిపోవటం, వీధి దీపాలు సమస్య, చెట్లు విరిగి పడటం, వర్షపు నీరు నిలిచి పోవటం, శిథిలావస్థకు చేరిన గృహాల వివరాలు తెలపడం, పారిశుధ్య సమస్యలు వంటి వాటిపై సత్వరమే స్పందించుటకు కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేశామని , 9505507248 నంబర్‌కి కాల్ చేయాలని కోరారు.

ప్రజలకు అండగా ఉంటాం

● మున్సిపల్ చైర్మన్ నేత చిన్న. రాజమౌళి



నవతెలంగాణ- గజ్వేల్
గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో గత మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకొని శుక్రవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో జోరు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సమస్యలను అడిగి తెలుసుకుంటూ, పర్యవేక్షించిన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్. రాజమౌళి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే బయటకు వెళ్లాలని ఎలాంటి అవసరం ఉన్న మున్సిపల్ సిబ్బందికి సంప్రదించాలని తెలిపారు. ముఖ్యంగా కూలిపోయిన ఇళ్లల్లో ఉండకూడదు అని తెలిపారు. వారి వెంట స్థానిక నాయకులు పంబాల శివ కుమార్, తలకొక్కుల దుర్గ ప్రసాద్, మార్కంటి కనకయ్య బిక్షపతి, ఏలేషం, మున్సిపల్ సిబ్బంది, వార్డ్ పెద్దలు తదితరులు ఉన్నారు.

వరద నీటితో ఇబ్బందులు



నవతెలంగాణ-గజ్వేల్
గజ్వేల్ పట్టణం మున్సిపల్ పరిధి అన్ని వార్డులో ఇండ్లకు వరద నీళ్లు రావడంతో ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, మైనార్టీ నాయకులు వహీద్ ఖాన్ అన్నారు. శుక్రవారం గజ్వేల్ మున్సిపాలిటీలో వర్షంలో అన్ని వార్డులను వారు పరిశీలించారు. పలు వార్డులో నివాసముంటున్న స్థానికులు ఎర్రగుంట నుంచి పొనాది పొంట నీళ్లు రావడంతో ఇండ్లలకు పాములు తేలు దోమలు అక్కడున్న భయంతో స్థానికులు జంకుతున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మరిన్ని సిసి రోడ్లకు నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ప్రత్యేక మురికి కాలువను ఏర్పాటు చేస్తే వర్షం నీరు పాండవుల చెరువుకు చేరుతుందని వారు చెప్పారు. అన్ని వార్డులలో చిన్న పెద్ద గల్లీలో సిసి రోడ్లు వేయాలన్నారు. ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని వారు కోరారు. రైతులకు రుణమాఫీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. సిసి రోడ్లకు 200 కోట్లు కేటాయించి సమస్యను పరిష్కరించాలన్నారు. రెండుసార్లు అధికారం ఇచ్చామని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సిరెడ్డి నాయకత్వంలో గజ్వేల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామన్నారు. క్యాసారం బాబా గజ్వేల్ టౌన్ మైనార్టీ ఉపాధ్యక్షుడు, క్యాసారం మల్లారెడ్డి గజ్వేల్ టౌన్ రైతు అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి శుక్రవారం డ్రైడేను నిర్వహించాలి





నవతెలంగాణ-మర్కుక్
గ్రామాలలో ప్రతి శుక్రవారం డ్రైడేను నిర్వహించాలని చేబర్తి గ్రామంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశాలు మహిళలకు అవగాహన కల్పించారు. శుక్రవారం అంగన్వా డీ టీచర్లు, ఆశాలు ఇంటింటికీ తిరుగుతూ నిల్వ వున్న నీటిని తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ సీజన్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగనవాడీ టీచర్లు స్వప్న, రాణి, ఆశాలు లత, ధనలక్ష్మి తదితరులున్నారు.

నవతెలంగాణ- సిద్దిపేట
వర్షాకాలం మూలంగా మన ఇంటి చుట్టూ ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దాని మూలంగా రోగాలను నివారించుకోవడం జరుగుతుందని 18 వ వార్డు టిఆర్ఎస్ నాయకులు శేఖర్, అంజిలు అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు సూచనలతో శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని వార్డులో నిర్వహించారు. ఇళ్లలో నిల్వ ఉన్న నీటిని తొలగిం చారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ ప్రసాద్ ,యూత్ అధ్యక్షుడు గొలుసుల హనుమంతు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థ ఇండ్లను వెంటనే ఖాళీ చేయాలి

● మున్సిపల్ మాజీ చైర్మెన్ కడవేరుగు రాజనర్సు



నవతెలంగాణ-సిద్దిపేట
భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా శిథిలావస్థ ఇండ్లను వెంటనే ఖాళీ చేయాలని మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు పట్టణ ప్రజలకు సూచించారు. నడుస్తూ చెత్త వేరు చేసే కార్యక్రమంలో భాగంగా పట్టణ 41వ వార్డులో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మెన్ జంగిటి కనకరాజు, స్థానిక వార్డు కౌన్సిలర్ సాయన్నగారి సుందర్‌తో కలిసి వార్డులో చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపెన్ ప్లాట్‌లలో ఖచ్చితంగా ప్రహరీ గోడలు నిర్మించుకోవాలని సూచించారు. లేదంటే ప్రజలు ఖాళీ స్థలాలలో చెత్త వేస్తున్నారన్నారు. దాని ద్వారా ప్రజలు అనారోగ్యాలకు గురవుతారన్నారు. ప్రహరీ గోడలు నిర్మించి ఖాళీ స్థలాలలో పార్కింగ్ నదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ఈ.ఈ.వీర ప్రతాప్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణంలో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలి



నవతెలంగాణ -గజ్వేల్
గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో నిర్మాణంలో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని గజ్వేల్ స్పెషల్ అధికారి ముత్యంరెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ చైర్మన్ రాజమౌళితో కలిసి పలు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ప్రభుత్వపరంగా నిర్మాణంలో ఉన్న అన్ని పనులను శరవేగంగా పూర్తి చేయాలని ఆయన కోరారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులలో భాగంగా శుక్రవారం అసంపూర్తి గా ఉన్న పనులను అంబేద్కర్ భవన్, హౌసింగ్ బోర్డు కమ్యూనిటీ హాల్ , గర్ల్స్ ఎడ్యుకేషన్ హబ్‌లోని ఆడిటోరియం, పద్మశాలి సంగంభవనలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసంపూర్తి గా ఉన్న పనులను వెంటనే నాణ్యత పాటిస్తూ, త్వరగా పూర్తి చేయా లని సంబంధిత కాంట్రాక్టర్లు, ఇంజనీర్లను ఆదేశించారు. వారి వెంట నాయకులు శివ కుమార్, దుర్గ ప్రసాద్,డిప్యూటీ డి ఈ అజయ్, ఏఈ నాగేందర్, తదితరులు ఉన్నారు.

22న మహాకవి దాశరథి జయంతి సభ, కవి సమ్మేళనం

నవతెలంగాణ-సిద్దిపేట
తెలంగాణ రచయితల వేదిక సిద్దిపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో 22 న సాయంత్రం 5గంటలకు ప్రెస్ క్లబ్‌లో దాశరథి జయంతి సభ, కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెరవే జిల్లా ప్రధానకార్యదర్శి ప్రవంతి మహిపాల్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు కొండిమల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని, దాశరథి-ఉద్యమసాహిత్యం అనే అంశంపై ప్రముఖ కవి పర్యపెల్లి యాదగిరి, దాశరథి-సినిమా సాహిత్యం అనేఅంశంపై ప్రముఖ కవి వంగర నరసింహారెడ్డి ప్రసంగిస్తారని అనంతరం కవి సమ్మేళనం ఉంటుందని తెలిపారు. జిల్లాలోని కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు, సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఇల్లు కూలిపోయిన బాధితురాలికి వైస్ చైర్మెన్ ఆర్థిక సాయం



నవతెలంగాణ-చేర్యాల:
గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో శ్రీరాం రాజవ్వ ఇల్లు కూలిపోయింది. విషయం తెలుసుకున్న మున్సిపల్ వైస్ చైర్మెన్ నిమ్మ రాజీవ్ రెడ్డి శుక్రవారం రాజవ్వ కుటుంబాన్ని పరామర్శించి రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రావుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సంతోష్ కొల్కుండకు సన్మానం



నవతెలంగాణ-దుబ్బాక
దుబ్బాక పట్టణ కేంద్రంలోని కత్తి కార్తీక గౌడ్ క్యాంపు కార్యాలయానికి జాతీయ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంతోష్ కొల్కుండ శుక్రవారం వచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్రలో కత్తి కార్తీక, సంతోష్ పాల్గొన్నారు.తన కార్యాలయానికి వచ్చిన సందర్భంగా భారత్ జూడో పాదయాత్ర సహచరుడు సంతోష్ కొల్కుండను తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, అధికార ప్రతినిధి కత్తి కార్తీక గౌడ్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త దేవిరెడ్డి, టీపీసీసీ మాజీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కర్నాల శ్రీనివాసరావు, నాయకులు ఐరేని సాయితేజ గౌడ్ ఉన్నారు.

వర్షాలకు పశువులు చనిపోతే సమాచారమివ్వాలి



నవతెలంగాణ-కొండపాక
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఎక్కడైనా పశువులు మృతి చెందితే సంబంధిత పశు వైద్యశాలలో సమాచారం ఇవ్వాలని కొండపాక పశు వైద్యాధికారి డాక్టర్ మోహన్ లాల్ తెలిపారు. రైతులు సమాచారాన్ని పశు వైద్యశాలలో అందజేస్తే ఈ విషయాన్ని హెడ్ ఆఫీస్‌కు సమాచారం అందిస్తామన్నారు. దాంతో ప్రభుత్వం ఏదైనా సహాయం అందిస్తే రైతులకు లబ్ది చేకూరుతుందన్నారు.

ఘనంగా మెట్టు సాయికుమార్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-తొగుట
టీపీసీసీ ఫిషర్ మెన్ రాష్ట్ర అధ్యక్షుడు మెట్టు సాయి కుమార్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నామని టీపీసీసీ ఫిషర్ మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాక తిరుపతి ముదిరాజ్ తెలిపారు. శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపామన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతూరి వెంకట స్వామి గౌడ్, అక్బర్ పేట భూంపల్లి మండల ఫిషర్ మెన్ అధ్యక్షుడు అన్నబోయిన చంద్రశేఖర్, గరిగే అనిల్, అక్కపల్లి పరమేష్ గౌడ్, శ్రీకాంత్, ప్రదీప్, చక్రధారి పాల్గొన్నారు.

నవతెలంగాణ

పోచారం ప్రాజెక్టు వద్ద జలకళ



నవతెలంగాణ హవెలిఘనపూర్

నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పోచారం ప్రాజెక్టు వద్ద జలకళ సంతరించుకుంది శుక్రవారం మండల పరిధిలోని కామారెడ్డి- మెదక్ జిల్లా సరిహద్దు పరిధిలోని పోచారం ప్రాజెక్టు ఉదయం నుండి పొంగి పొర్లుతోంది. మండలంలోని రాజపేట్, బూరుగుపల్లి, గాజిరెడ్డిపల్లి, తిమ్మాయిపల్లి, హవేలిఘనపూర్‌లోని పలు గ్రామాల చెరువులు అలుగు పారుతున్నాయి.

నగ్నంగా ఊరేగించి గ్యాంగ్ రేప్ చేసి హత్య చేసిన దుండగులను వెంటనే గుర్తించి శిక్షించాలి

నవ తెలంగాణ -గజ్వేల్



నగ్నంగా ఊరేగించి గ్యాంగ్ రేప్ చేసి హత్య చేసిన దుండగులను వెంటనే గుర్తించి శిక్షించాలని, భారతదేశ మొత్తం సిగ్గుతో తల దించుకోవాల్సిన సంఘటన జరిగినా కేంద్ర ప్రభుత్వం నోరు తెరవడం లేదని మాల జాక్ తెలంగాణ వైస్ చైర్మన్ తుమ్మ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మణి పూర్ రాజధాని ఇంఫాల్కు 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న నాగ్‌పోక్ సెక్మయ్ సమీపంలో మే 4న కుకీ తెగకు చెందిన ముగ్గురు గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించారని అన్నారు. నగ్నంగా ఊరేగించి సామూహిక అత్యాచారానికి పాల్పడి, వారిలో ఇద్దరిని హతమార్చిన దుండగులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ చిప్పలు యాదగిరి, సాహసం, కొడకల నరసింహులు, మాల జేసి రాష్ట్ర నాయకులు మన్నె కృపానందం పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నవ తెలంగాణ -గజ్వేల్ : బాలుర విద్యా సౌధంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం ఆంగ్లం, తెలుగు, సంస్కృతం, కంప్యూటర్ సైన్స్, మాథెమాటిక్స్, మైక్రో బయాలజీ బోధించుటకు అతిథి అధ్యాపకులు కావాలని ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎ.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఆంగ్లం -2, తెలుగు-2, సంస్కృతం-1,కంప్యూటర్ సైన్స్ -2, మాథ్స్ -1, మైక్రోబయాలజీ-1,పోస్టులు ఖాళీ ఉన్నాయని తెలిపారు. సంబంధిత సబ్జెక్టులలో ఎస్సీ, ఎస్టీలైతే 50 శాతంతో, బీసీ, ఓసీ లైతే 55 శాతంతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసినవారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అలాగే నెట్ లేదా సెట్ పాసైన వారికి, పిహెచ్. డి. పూర్తి చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఈ నెల 25 న ఉదయం 10-30 గంటలకు ఇంటర్వ్యూ, డెమో క్లాసుల ద్వారా ఎంపిక ఉంటుందని పేర్కొన్నారు.

మగువలకు అందాన్ని ఇచ్చేది ఆభరణం

జెడ్పి చైర్ పర్సన్ రోజా శర్మ

నవ తెలంగాణ - సిద్దిపేట



మగువలకు అందాన్ని ఇచ్చేది ఆభరణమని, సిద్దిపేట ప్రజల కోసం అనేక ప్రాంతాల నుండి మంచి ఆభరణాలను తీసుకొచ్చి ప్రదర్శించడం మలబార్ గోల్డ్ డైమండ్స్ నిర్వాహకులను అభినందిస్తున్నట్లు జెడ్పి చైర్ పర్సన్ రోజా శర్మ అన్నారు. పట్టణంలోని మలబార్ గోల్డ్ షోరూం లో 4 రోజుల పాటు జరుగు ఆర్టిస్ట్రీ బ్రాండెడ్ జ్యువలరీ షో ను ప్రజాప్రతినిధురాలు చిట్టి మాధురి తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిద్దిపేటలో అన్ని రకాల షోరూములు వస్తున్నాయని, దీంతో సిద్దిపేట ప్రజలు హైదరాబాద్ , బొంబాయి లాంటి ప్రాంతాలకు వెళ్ళనవసరం లేకుండా ఉందన్నారు. ఆర్టిస్ట్రీ షోలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ డైమండ్స్ వారి బ్రాండుల సమాహారం "మైన్" ధ్రువీకరించిన వజ్రాభరణాలు, వివాహం కోసం "ఎరా" అన్కట్ వజ్రాలతో పొదిగిన విశిష్ఠ శ్రేణి, "ప్రేష్యా" జాతిరత్నాభరణాల సముదాయం, "అధునాతన ఆణిముత్యాలు" డిజైన్లతో ప్రకాశవంతమైన ఆభరణాలను ప్రదర్శనలో ఉన్నాయన్నారు. సిద్దిపేట ప్రజలు సందర్శించి , అవసరమంటే కొనుగోలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో షోరూం ప్రతినిధులు ఇర్ఫాన్, శివ, వాజిద్, మలబార్ సిబ్బంది పాల్గొన్నారు.

అఖిలభారత యాదవ మహాసభ గజ్వేల్ అధ్యక్షులుగా ఎక్కల దేవి కనకరాజు యాదవ్

నవ తెలంగాణ -గజ్వేల్



గజ్వేల్ లో శుక్రవారం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో అఖిలభారత యాదవ మహాసభ ఆత్మీయ సమావేశం అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కార్యదర్శి రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్వేల్ మండల అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులుగా ఎక్కల దేవి కనకరాజు యాదవ్, యూత్ అధ్యక్షులు గా లింగం యాదవ్ ,ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎక్కల దేవి కనకరాజు యాదవ్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు అధ్యక్ష పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. యాదవ సమాజం బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని మన హక్కులు సాధించడానికి సమిష్టిగా అందరం కలిసి కట్టుగా ఉండాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్గల్ జెడ్పిటిసి బాలు యాదవ్, గజ్వేల్ నియోజకవర్గ యాదవ మహాసభ ఇంచార్జ్, గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి బాబు యాదవ్, ములుగు మండల యాదవ మహాసభ అధ్యక్షులు నూనె వెంకట్ యాదవ్,జిల్లా ఉపాధ్యక్షులు రాజు యాదవ్, శ్రీనివాస్ యాదవ్, గిరి యాదవ్, రఘు వర్ధన్ యాదవ్,చంద్రం యాదవ్, బిక్షపతి ,మల్లేష్ యాదవ్, సింగం కనకయ్య ,రాజు యాదవ్, సింగం యాదవ్ యాదవ మహాసభ నాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటిద్దాం

నవ తెలంగాణ- దుబ్బాక

కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలతో దోమలు, ఈగలు వ్యాప్తి చెందే అవకాశం ఉందని, తద్వారా సీజనల్ వ్యాధులు ప్రబలుతాయని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెంట్ డా.హేమరాజ్ సింగ్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ నిల్వ నీటిలో దోమలు వృద్ధి చెందుతాయని, తమ ఇంటి పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని వెంటనే తొలగించుకోవాలని అన్నారు. జంక్‌ఫుడ్, మాంసాహారాలను తగ్గించాలన్నారు. సీజనల్ వ్యాధుల బారిన పడ్డవారు ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని కోరారు. ఇక్కడ మెరుగైన వైద్య సేవలు అందిస్తారని తెలిపారు.

మహిళలు వ్యక్తిగత శుభ్రతను పాటించాలి

నవతెలంగాణ-మర్కుక్

మహిళలు వ్యక్తిగత శుభ్రత పాటిస్తే ఎలాంటి ఆరోగ్య సమస్యలకు గురికాకుండా ఉండొచ్చని వైద్యాధికారి శాంతకుమారి అన్నారు. శుక్రవారం మండలంలోని ఎర్రవల్లి గ్రామంలో సాముహిక ఫంక్షన్ హాల్‌లో రుతుప్రేమపై మహిళలకు డిఎల్పీవో వేదావతి, సర్పంచ్ వెుండి బాగ్యభిక్షపతితో కలిసి అవగాహన కల్పించారు. మహిళలకు ఆరోగ్యపరమైన సమస్యలు వస్తే వైద్యులను సంప్రదించాలన్నారు. రుతుక్రమంపై అపోహలు మాని, విస్తృతంగా చర్చించాలని సూచించారు. అనంతరం ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, ప్లాస్టిక్‌తో ఎదురయ్యే సమస్యలను వివరించారు. అనంతరం మహి ళలకు మెన్స్ట్రువల్ కప్పును అందజేశారు. కార్యక్రమంలో సిసి కవిత, ఎంపీవో రాజలింగం, పంచాయతీ కార్యదర్శి విద్యా వికాస్ రెడ్డి తదితరులున్నారు.

తాత్కాలికంగా పంచాయతీ కార్మికుడి నియామకం

నవతెలంగాణ-తొగుట

పారిశుధ్య కార్మికులు సమ్మెలో ఉన్నందున గ్రామంలో తాత్కాలికంగా గ్రామ పంచాయతీ కార్మికుడి నియమించాలని సర్పంచ్ గంగని గళ్ళ మల్ల య్య తెలిపారు. శుక్రవారం మండలంలోని గుడికం దుల గ్రామ పంచాయతీ కార్యాలయంలో వార్డు సభ్యులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో రోజు రోజుకు సమస్యలు పెరుగుతున్నాయని అన్నారు. సమస్యను పరిష్కరించేందుకు తాత్కాలికంగా విజయ్ అనే కార్మికుడిని నియమించామని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి,వార్డు సభ్యు లు తదితరులు పాల్గొన్నారు.

సుడిగాలి పర్యటన చేసిన మామిడి

నవ తెలంగాణ మిరు దొడ్డి

దుబ్బాక నియోజకవర్గం భూంపల్లి మండలము రుద్రారం గ్రామానికి చెందిన నగరం నాగరాజ్, మహేష్ కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు మరణించిన విషయం తెలుసుకొన్న దుబ్బాక బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి మోహన్‌రెడ్డి ఆ కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఏఎంసీ డైరెక్టర్ అభిలాష్, యువజన నాయకులు రాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, హర్షిత్ ,పవన్, మరియు ఆత్మ కమిటీ డైరెక్టర్ మురళి, శ్రీనివాస్ చారి, సోషల్ మీడియా యువకులు రాజు ప్రశాంత్ ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

పేదలకు సీఎంఆర్ఎఫ్‌తో మేలు

నవతెలంగాణ- చేర్యాల

వైద్య చికిత్స చేయించుకోలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో మేలు అని బీఆర్ఎస్ చేర్యాల మండల అధ్యక్షులు అనంతుల మల్లేశం అన్నారు. జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చేర్యాల మండలం చిట్యాల గ్రామానికి చెందిన ఆకుల నారాయణ కు రూ. 60 వేలు, మేక అశోక్ కు రూ. 40 వేలు చెక్కులను శుక్రవారం అనంతుల మల్లేశం, చిట్యాల ఎంపీటీసీ మిట్టపల్లి సులోచన బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ బొడిగం మహిపాల్ రెడ్డి,చేర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాటికొండ సదానందం, గ్రామ పార్టీ శాఖ అధ్యక్షుడు శ్రీరాములు, టిఆర్ఎస్వి చేర్యాల మండల అధ్యక్షుడు పెంబర్ల రాజశేఖర్ పాల్గొన్నారు.

గజ్వేల్‌ను మున్సిపల్ కార్పొరేషన్ చేయాలి

నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌ను కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలని గజ్వేల్ నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బీవీరావు కోరారు. శుక్రవారం గజ్వేల్‌లో ఆయన మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని, మున్సిపల్ ఎన్నికల లోపు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్పొరేషన్‌గా మార్చాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు విజ్ఞప్తి చేస్తున్నట్లు చెప్పారు. గజ్వేల్ పట్టణం విస్తీర్ణం రోజు రోజుకు పెరుగుతున్నందున ప్రస్తుతం ఆర్ అండ్ ఆర్ కాలనీ తోపాటు సమీప గ్రామాలను కలిపితే లక్ష యాభై వేల జనాభాకు వస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లక్ష్మి కాంతారావు ప్రత్యేక కృషి చేయాలని కోరారు. గజ్వేల్ మండలంలో రూరల్ మండలం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. గజ్వేల్‌లో టౌను, మండలం, రూరల్ పోలీస్ స్టేషన్లో చేయాలన్నారు. అన్ని గ్రామాలకు డబుల్ రోడ్లు పూర్తి చేయాలని కోరారు. గజ్వేల్ పట్టణం నుండి వయా పిడిచేడు మీదుగా సిద్దిపేట వరకు 100 ఫీట్ల రోడ్డు వేయాలన్నారు.

రేషన్ షాప్ ప్రారంభించిన ఎంపీపీ

నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని బల్లు నాయక్ తండాలో శుక్రవారం ఎంపీపీ లకవత్ మానస నూతన రేషన్ షాప్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రజిత, కోఆప్షన్ నెంబర్ సలీం, ఉపసర్పంచ్ జవహర్లాల్, రేషన్ షాప్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చేతన్, లక్ష్మణ్, వార్డ్ మెంబర్ లు రూప్ సింగ్, వేర్సి తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాలకు కూలిన ఇండ్లు



నవతెలంగాణ రాయపోల్

గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న విస్తారమైన వర్షాలకు చెరువులు కుంటలకు వరద నీరు చేరి నిండుకుండలా మారుతుంటే మరోవైపు గ్రామాలలో ఎక్కడికక్కడ నీటితో ప్రజలు పడుతున్నారు. గ్రామాల్లో లోతట్టుగా ఉండే ఇళ్లలోకి వరద నీరు చేరుతుంది. వాతావరణ శాఖ తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలు ఉన్నాయని హెచ్చరించడంతో ప్రభుత్వ అధికారులు అప్రమత్తమై చెరువులు, కుంటలు నుండి కొట్టుకపోకుండా చర్యలు తీసుకుంటున్నారు. వరద నీటి నుండి ప్రజలు ఇబ్బందులు కాకుండా జాగ్రత్త వహిస్తున్నారు. అయినప్పటికీ విస్తృతంగా కురుస్తున్న వర్షాలతో శిథిలావస్థకు చేరిన ఇల్లు కూలిపోతున్నాయి. శుక్రవారం రాయపోల్ మండల పరిధిలోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన అయ్యగల్ల లక్ష్మీ నరసయ్య, బేగంపేట గ్రామానికి చెందిన తిప్పని ఐలమ్మ ఇల్లు కూలిపోయాయి.

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే బ్రిడ్జిలు చెక్ డ్యాముల నిర్మాణం

నవతెలంగాణ-మద్దూరు

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే తోర్నాల బ్రిడ్జి,చెక్ డ్యాముల నిర్మాణం,రిజర్వాయర్ల నిర్మాణం జరిగిందని. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్ అన్నారు. తోర్నాల చెక్ డ్యామ్‌ను పరిశీలించారు. ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు సిద్దిపేట నుండి వరంగల్ వెళ్లే రహదారులన్నీ జల దిగ్బంధం అయినాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య నిర్మించడంతోనే ప్రయాణాలు సాగుతున్నాయని తెలిపారు. ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉన్న లింగాపూర్ చెక్ డాం నిర్మాణం పనులను చేయించలేని అసమర్థుడన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెట్కూరి వెంకటేశ్వర్లు యాదవ్,బందారం సాగర్ గౌడ్ ,మనోజ్, నరేష్, శ్రీను, రమేష్, పరమేష్ పాల్గొన్నారు.

విద్యారంగాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ - చిన్నకోడూరు

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురైతుందని విద్యాభివృద్ధి కోసం నిధులు కేటాయించకుండా రాష్ట్ర విద్యారంగ ప్రగతి అగిపోయిందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ రవి, సిఐటీయు సిద్దిపేట జిల్లా సహాయకార్యదర్శి చొప్పరి రవికుమార్ లు విమర్శించారు. బెజ్జెంకి నుండి చిన్నకోడూరుకు చేరుకున్న సైకిల్ యాత్రకు మద్దతు తెలిపారు. సైకిల్ యాత్ర ను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నెల రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు నోట్ బుక్ లు, యూనిఫామ్, పెట్టెలు, పెండింగ్ బిల్లులు విడుదల చేయలేదని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇంటర్ విద్యార్థులకు ఇప్పటివరకు పాఠ్యపుస్తకాలు ఇవ్వలేదని, లెక్చరర్స్ లేరని, గెస్ట్ లెక్చరర్స్ ని రెన్యూవల్ చేయలేదని అన్నారు. గురుకులాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయని వర్షకాలంలో తీవ్ర ఇబ్బందులు విద్యార్థులు ఎదుర్కోంటున్నారనీ, సరైన సౌకర్యాలు లేక సరిపడా మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక అనేక అవస్థలు పడుతున్నారన్నారు. ఎస్ ఎఫ్ ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రెడ్డమైన అరవింద్, కార్యదర్శి దాసరి ప్రశాంత్, జిల్లా ఉపాధ్యక్షుడు కొండం సంజీవ్ కుమార్, ఆముదాల రంజిత్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శులు నాచారం శేఖర్, సంతోష్, జిల్లా నాయకులు భరత్, ప్రశాంత్, మధు, ప్రవీణ్, రాంచరణ్ ఉన్నారు.